

5వ పేజీలో...

## రాయపర్తి పీహెచ్‌సీని సందర్శించిన డిఎంహెచ్‌ఓ





వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 31, జూలై 2025 | 16 పేజీలు


### బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ..

# అమోఘం



కార్యాచరణ ప్రకటించిన కాంగ్రెస్

- ఢిల్లీకి తరలేందుకు సిద్ధమవుతున్న బీసీలు
- అందరి మద్దతు కూడగడుతున్న ప్రభుత్వం
- కోర్టును గడువు కోరే యోచనలో ప్రభుత్వం
- బిజెపి నేతలు సహకరించాలంటున్న బీసీ సంఘాలు
- ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జనకు నిర్ణయం



2వ పేజీలో...

### 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి శాసనసభలో ఆమోదం తెలిపింది. బీసీలకు ఇచ్చిన మాట నిలుపు కుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదానికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా ఆమోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

### మావోయిస్టు వారోత్సవాలపై పోలీసుల

# నిఘా

2 లో..



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త

గత రెండు సంవత్సరాలుగా దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘఢ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర ప్రాంతాలలోని మైదాన ప్రాంతాలు, దండకారణ్యాలను భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ భద్రత బలగాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా అడవులను జల్లెడ పడుతుండడంతో ఒక్క యేడాదిలోనే 600మంది పై చిలుకు మావోయిస్టులు పదుల సంఖ్యలో భద్రత బలగాలు ఎదురుకాల్పులు మృత్యువాత పడ్డారు.

### మేడారం జాతరకు మాస్టర్ ప్లాన్

# సిద్ధం..

2వ పేజీలో...

- మేడారం అభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్...
- సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశాలు..
- మాస్టర్ ప్లాన్ పై పూజారులతో కలెక్టర్ చర్చ...



### ఎరువుల కొరత సృష్టిస్తే

# చర్యలు తప్పవు..

**చిట్యాల మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన...**

**కలెక్టర్ పర్యటనతో అధికారుల గుండెల్లో గుబులు...**

చిట్యాల, జూలై 30 ప్రభాతవార్త : మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అనూహ్యంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండలంలో పర్యటించడం తో అధికారుల గుండెల్లో గుబులు రేకెత్తించారు. తొలుత మండల కేంద్రంలో పిఎసిఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. నిధుల లేమితో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువుల విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అయోమయం..

42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష  ్యం

కార్యాచరణ ప్రకటించిన కాంగ్రెస్

ఢిల్లీకి తరలేందుకు సిద్ధమవుతున్న బీసీలు

అందరి మద్దతు కూడగడుతున్న ప్రభుత్వం

కోర్టును గడువు కోరే యోచనలో ప్రభుత్వం

బిజెపి నేతలు సహకరించాలంటున్న బీసీ సంఘాలు

ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జనకు నిర్ణయం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి శాసనసభలో ఆమోదం తెలిపింది. బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదానికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా ఆమోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఈనెల 28న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమం కార్యాచరణను ప్రకటించింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నేతలు ఢిల్లీ తరలి వెళ్లి ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. అవసరమైతే ఇండియా కూటమి ఎంపీలను సైతం మద్దతు తీసుకొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ సుదీర్ఘ చర్చల అనంతరము ఆందోళన కార్యక్రమం కార్యచరణ ప్రకటించింది. బీసీ సంఘాలన్నీ ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతున్నాయి. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల నేతలు కూడా ఢిల్లీ వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఆగస్టు 5 నుంచి 7 వరకు మూడు రోజులపాటు ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఉమ్మడి జిల్లాలోని బీసీ సంఘాల నేతలు ఆందోళనలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా కథం తొక్కనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే రిజర్వేషన్లను సాధించుకోవాలి. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా ఉండేందుకుగాను కాంగ్రెస్ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం ఢిల్లీ చేరేందుకు సన్నాహాలు ప్రారంభించారు. బీసీల రిజర్వేషన్ల సమస్య ప్రభుత్వానికి సవాల్ గా మారింది. ఆగస్టు 5న పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో వాయిదా తీర్మానం చేయనున్నారు. ఆగస్టు 6న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘాల నేతలు చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతితో సమావేశమై బిస్ రిజర్వేషన్ల పెంపు బిల్లుల ఆమోదానికై విన్నవిస్తారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీల రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానము ఇవ్వాలని తీర్మానించారు. బీసీలు సుదీర్ఘ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నారు. విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రతిపాదించిన రెండు బిల్లులను గత మార్చి 17న రాష్ట్ర శాసనసభ, మార్చి 18 న శాసనమండలి ఆమోదించాయి. ఈ రెండు బిల్లులను మార్చి 22న రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. ఆ తర్వాత మార్చి 30న రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. నాలుగు మాసాలైనా ఈ బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇక కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించింది. స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుతో ముడిపడి ఉండటంతో ఇక కేంద్రంపై ఒత్తిడి తేక తప్పడం లేదు. రిజర్వేషన్లు కూడా త్వరలోనే ప్రకటించాల్సి ఉంది. రాష్ట్రపతి బిల్లు ఆమోదిస్తేనే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయటము ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఆగస్టు 7న ఆందోళన కార్యక్రమాలు ముగియగానే మరోసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనుంది. అవసరమనుకుంటే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కొంత గడువు ఇవ్వాలని కోర్టును కోరేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపటంలో జాప్యం జరిగితే సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యపడకపోతే ప్రభుత్వం కోర్టును గడువు కోరే యోచనలో ఉంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు సహకరించాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, బీసీ సంఘాల నేతలు కోరుతున్నారు. రాష్ట్రంలో ఇరువురు కేంద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నందున రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి చొరవ చూపాలంటున్నారు. విమర్శలు మాని సమస్య పరిష్కారానికి సహకరించాలంటున్నారు. కాగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జన నిర్వహించేందుకు ఆ పార్టీ నిర్ణయించింది. ఈనెల 29న హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బీసీ నాయకులంతా సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు భారత రాష్ట్ర సమితి సమాయత్తమవుతుంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేస్తూ త్వరలో టిఆర్ఎస్ బీసీ ప్రతిని ధులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలవనున్నారు. బీసీలకు పూర్తి మద్దతు ఇస్తూ తమ వంతు కృషి చేస్తామని టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఒకవైపు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి తెస్తుండగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఒకే వార్డులో కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఉండేవిధంగా ఓటర్ల జాబితాలను రూపొందిస్తు న్నారు. బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్ చేయిస్తున్నారు. ఎన్నికల సిబ్బంది నియా మకం పై దృష్టి సారించారు. సర్పంచులు, జడ్పీ, జడ్పిటిసి, ఎంపీటీసీల స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి పదవులను పొందా లని బీసీలు ఎంతో ఆశతో ఉన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికల్లో అమలు జరగకపోతే మరో ఐదు ఆరు సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు జరిగేలా పోరుకు సిద్ధమవుతున్నారు.

## మావోయిస్టు వారోత్సవాలపై..

# పోలీసుల నిఘా..

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త :** గత రెండు సంవత్సరాలుగా దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ఘడ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర ప్రాంతాలలోని మైదాన ప్రాంతాలు, దండకారణ్యాలను భారత ప్రభుత్వ ఆధేశాల మేరకు పోలీస్ భద్రత బలగాలు ఆపరేషన్ కగార్లో భాగంగా అడవులను జల్లెడ పడుతుండడంతో ఒక్క యేడాదిలోనే 600మంది పై చిలుకు మావోయిస్టులు పదుల సంఖ్యలో భద్రత బలగాలు ఎదురుకాల్పులు మృత్యువాత పడ్డారు. ఇది ఇలా ఉండగా ప్రతి సంవత్సరం మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల ఆధేశాల మేరకు ప్రజాపోరులో మృతి చెందిన వారి కోసం జూలై 28వ తేది నుండి ఆగష్టు 3వ తేది వరకు వారం రోజుల పాటు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ యేడు సైతం మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టుల ప్రాభల్య, వారి కదలికలు ఉన్న ప్రాంతాలలో పోలీస్ భద్రత బలగాలు వారం రోజులు ముందుగానే సెర్చ్ అపరేషన్ మొదలు పెట్టాయి. చత్తీస్ఘడ్, తెలంగాణ, మహారాష్ట్ర, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో పోలీసు భద్రత బలగాలు వచ్చి, పోయే వాహనాలను రేయింబగళ్లు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగానే రెండోవ రోజు చత్తీస్ఘడ్, తెలంగాణ రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న  పోలీస్ స్టేషన్ పరిధిలో  పోలీసులు ఎన్హెచ్ 163 జాతీయ రహదారిపై ఇరురాష్ట్రాలకు వచ్చి, పోయే వాహనాలను బుధవారం ముమ్మరంగా తనిఖీ చేసారు. దీనితో పరిసర ప్రాంతాలలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇలా ఉండగా జిల్లా పరిధిలో చత్తీస్ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టుల వారోత్సవాలు జరిగే అవకాశం ఉందన్న పక్కా సమాచారంతో పోలీసు బలగాలు  ప్రాంతాలలో అటవి ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఇప్పటికే అపరేషన్ కగార్తో వందలాది మంది మృతివాత పడ్డ మావోయిస్టులు అతలాకుతలమైపోయిన క్యాడర్ వారోత్సవాల సందర్భంగా ఎక్కడైన, ఎదైన దుశ్చర్యలకు పాల్పడే ప్రమాదం పొంచి ఉందన్న సమాచారంతో పోలీసులు డేఘా కన్నుతో నిఘా వేసి తనిఖీలను ముమ్మరం చేసాయి.

## ఎరువుల కొరత సృష్టిస్తే

# చర్యలు తప్పవు..

చిట్యాల మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన...

కలెక్టర్ పర్యటనతో అధికారుల గుండెల్లో గుబులు...

**చిట్యాల, జూలై 30 ప్రభాతవార్త :** మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అనూహ్యంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండలంలో పర్యటించడం తో అధికారుల గుండెల్లో గుబులు రేకెత్తించారు. తొలుత మండల కేంద్రంలో పిఏసిఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. నిధుల లేమితో సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువుల విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. యూరియాను స్టాక్ చేసి, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మండలంలో యూరియా కొరత ఉందని జిల్లాస్థాయి సమావేశాల్లో ఎందుకు చెప్పలేదని ఏవో శ్రీనివాస్ రెడ్డి పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు . అనంతరం మండల కేంద్రంలోని ఆగ్రోస్, గ్రో మోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాన్ దారులు ఎరువుల అమ్మకాలలో నిబంధనలో పాటించాలని, స్టాక్ ను రిజిస్టర్లలో నమోదు చేస్తూ రైతులకు ఇస్తున్న రసీదులను పరిశీలించారు. స్టాక్ వివరాలను, ధరలను షాప్ ఎదుట నమోదు చేయాలని తెలిపారు. పట్టాలు లేని రైతులకు ఆధార్ కార్డుల ఆధారంగా అవసరాల మేరకు యూరియా ఇవ్వాలని ఆదేశించారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎరువులు దారి మళ్లించిన, బ్లాక్ చేసిన సదరు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల విక్రయాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల ప్రగతిని, సమీక్షి  ంచి అడిగి తెలుసుకున్నారు. విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం రికార్డుల గదిని పరిశీలించి భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయం ఎదుట ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం ద్వారా విక్రయించాలని తాసిల్దార్ను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు . జిల్లాలో పశుసంపద, ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వ్యాక్సి న్స్ నిలువలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణతో పాటు రైతుల ఆర్థిక అభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఒడి తల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, తనిఖీ చేపట్టారు. స్టాకు, ఓపీ ,రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రక్త పరీక్ష గది నీ పరిశీలించి, జ్వర పీడితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలిన గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సహకార అధికారి వాలియా నాయక్, సమర్థత శాఖ డిడి డాక్టర్ కుమారస్వామి, ఆర్డిఓ రవి, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, తాసిల్దార్ ఇమామ్ బాబా, ఒడిదల వైద్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం..

మేడారం అభివృద్ధి పనులపై కలెక్టర్ ఫోకస్...

సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశాలు.

మాస్టర్ ప్లాన్ పై పూజారులతో కలెక్టర్ చర్చ...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

మేడారం మహా జాతర నిర్వహణకు రోజులు దగ్గర పడుతుండంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా అధికార యంత్రాంగంతో జాతరలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశ నిర్వహిస్తున్నారు. జనవరి 2026 వ సంవత్సరంలో జరగనున్న మేడారం మహా జాతర నిర్వహణను మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అనేక శాశ్వత నిర్మాణాలకు బీజం వేస్తున్నారు. ఈ క్రమంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని సమ్మక్క సారలమ్మ దేవాలయంలో జరుగుతున్న షేడ్ నిర్మాణ పనులను, క్యూలైన్లను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.?

జనవరి 2026 లో జరగనున్న మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రోడ్డు వెడల్పు, గద్దెల ప్రాంగణంలో క్యూలైన్ల మార్పులు చేర్పుల ఏర్పాట్లు పై  తీసుకోవలసిన జాగ్రత్తలపై,మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంట్, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు,పూజారులతో కలెక్టర్ చర్చించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై అప్రమత్తంగా ఉండండి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడువాయి పరిధిలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తతతో ఉండి, మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని, ఫీవర్ సర్వే చేయాలని, ఇంటింటి సందర్శనలో దోమల లార్వాను కలిగిన నీటిని తొలగించాలని, ప్రతి జరపీడుతులకు మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలు చేయాలని ఆరోగ్య సిబ్బందినీ ఆదేశించారు.ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవలు తీసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో వీరస్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు పూజారులు,ఎంసిహెచ్ టీం డాక్టర్ కీర్తి, స్టాఫ్ నర్స్ మమత, సూపర్వైజర్ సరస్వతి ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మి  ్మ తిరుపతయ్య, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 3న జరిగే గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి

*జులై 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ !! వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా 2వ మహాసభలు ఆగస్టు 3 వ తేదీన హనుమకొండ నగరంలోని అలంకార్ జంక్షన్లో ఉన్న టిఎన్జిఓస్ భవన్లో జరిగే మహాసభల్లో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ సుందరయ్య భవన్లో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని చక్రపాణి మాట్లాడుతూ........ గ్రామపంచాయతీ కార్మికులకు నష్టదాయకమైన,పని భారాన్ని పెంచి బానిసలుగా మార్చే మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని, రెండవ పిఆర్సి పరిధిలోకి వేతనాలు తీసుకురావాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత ,అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ ,పిఎఫ్ లాంటి చట్టబద్ధ హక్కులు



కల్పించాలనిఆయన డిమాండ్ చేశారు. కారోబార్, బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ లాంటి అనేక సమస్యలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపైన మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతుందని అలాగే నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. వీరి సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తు ఆందోళన పోరాటాలు నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. మహాసభకు జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గబ్బెట.యాకయ్య జిల్లా నాయకులు బండా సాంబయ్య, భోగం రమేష్, ఈసంపల్లి ఐలయ్య, గాదె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కే డి సి హనుమకొండలో అంతర్జాతీయ సెమినార్

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 30 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో ఒకరోజు అంతర్జాతీయ సెమినార్ ను కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ మరియు జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంజీవయ్య మరియు ఈ సెమినార్ యొక్క ఆర్గనైజర్ డాక్టర్ రోహిణి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి మరియు నిట్ వరంగల్ నుండి శాస్త్రవేత్తలు మరియు డాక్టర్లు పాల్గొన్నారు.డాక్టర్ వాసవి మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ మరియు ఇన్ ఫర్టిలిటీ గురించి పరిశోధన పత్రం సమర్పించారు మరియు డాక్టర్ చంద్ర గోపరాజు క్యాన్సర్ గురించి వివిధ రకాల పరిశోధనలను వివరించారు మరియు అమిత్ బందు క్షయ వ్యాధి గురించి వివిధ పరిశోధనా అంశాల గురించి చర్చించారు. వివిధ అంశాలపై సెమినార్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మరియు జాతీయ



స్థాయిలో ఉన్న వివిధ రకాల సబ్జెక్టు నిపుణులు మరియు డాక్టర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో సబ్జెక్టు నిపుణులు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందిన షార్ఫొద్దిన్

*రాయపర్తి ప్రభాతవార్త జూలై 30*




బ్యాచ్ కి చెందిన షార్ఫుద్దీన్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి విధి నిర్వహణలో భాగంగా పలు స్టేషన్ లలో వృత్తి రీత్యా విధులు నిర్వహించి విధులలో ఎటువంటి వరోదాలు లేకుండా ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా, జమిందార్ గా, పదవి భాధ్యతలు స్వీకరించి రాయపర్తి పోలీస్ స్టేషన్ లో గత కొన్ని సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందారు.వరంగల్ సి పి ఆదేశానుసారం జనగాం డి సి పి రాజ మహేంద్ర నాయక్ , ఏ సి పి నరసయ్య చేతుల మీదుగా పదోన్నతి పొందినందుకు గాను గర్వంగా ఉందని షార్ఫుద్దీన్ తెలిపారు.షార్ఫుద్దీన్ వృత్తి లో భాగంగా ఎటువంటి అపోహలు, అవరోదాలకు తావు లేకుండా చేసిన కృషికి తగిన ఫలితం దక్కినందుకుగాను శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది.

## పింగిళి కళాశాలలో గ్రంథాలయ వినియోగ దారుల అవగాహన కార్యక్రమం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 29 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల, హనుమకొండలో మంగళవారం రోజున గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థినులకు గ్రంథాలయ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఉన్నత విద్యాలయాలకు హృదయం లాంటి వని, ఆధునిక పోటీ ప్రపంచంలో సమాచార కేంద్రాలైన గ్రంథాలయాలను సద్వి నియోగం చేసుకుంటేనే ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోగలరని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ బి యుగంధర్ మాట్లాడుతూ పింగిళి మహిళా



కళాశాల గ్రంథాలయం 20 వేలకు పైగా గ్రంథాలను కలిగి ఉందని, దినపత్రికలు,వార పత్రికలు, మాగజైన్స్, జర్నల్స్, అనేక రిఫరెన్స్ గ్రంథాలు మరియు పోటీ పరీక్షలకు ప్రత్యేక పుస్తకాలు కలిగి ఉందని తెలిపారు.అదేవిధంగా కళాశాల గ్రంథాలయం ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన డిజిటల్ గ్రంథాలయ వసతిని , వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ (ఓ. ఎన్ ఓ ఎస్) పథకం ద్వారా1300 లకు పైగా ఈ బుక్స్, ఈ జర్నల్స్ ను ఈ జర్నల్స్ ను కలిగి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి అరుణ, డాక్టర్ పి సురేష్ మరియు ప్రథమ సంవత్సర బిఏ, బీకాం, బీఎస్సీ, బి బి ఏ గ్రూపుల విద్యార్థినులు పాల్గొన్నారు.

## కే డి సి లో ర్యాగింగ్ నిరోధకత పై విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 30:

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ నందు ర్యాగింగ్ నిరోధక కమిటీ ఆధ్వర్యంలో కళాశాలలో ర్యాగింగ్ నిరోధకత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించబడినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల మేరకు ర్యాగింగ్ లేని కళాశాలగా కాకతీయ ప్రభుత్వ కళాశాలను రూపు దిద్దటానికి అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామని పేర్కొన్నారు.ర్యాగింగ్ చేయడం అనేది ఒక మానసిక వ్యాధి అని, ఎదుటి వారు బాధ పడుతుంటే ఆనందించటం దుర్మార్గమని పేర్కొన్నారు. క్షణికానందం కోసం విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న హన్మకొండ సబ్ ఇన్స్పెక్టర్ పరుశ రాములు మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట వ్యతిరేకమని తెలిపారు. ర్యాగింగ్ నిరోధక చట్టం లో ఉన్న శిక్షలను వివరించారు. ఈ కార్యక్రమ సమన్వయకులుగా వ్యవహరించిన ర్యాగింగ్ కమిటీ చైర్మన్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజనీలత మాట్లా డుతూ కళాశాల లో ర్యాగింగ్ నిరోధానికి ఒక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కమిటీ సభ్యులను సంప్ర దించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చేత ర్యాగింగ్ నిరోధానికి స్వీయ ధృవీకరణ పత్రాలను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నిరోధక కమిటీ సభ్యులు డా.ప్రవీణ్ కుమార్,డా. సంధ్యా రాణి, డా. శశి కాంత్, డా. మాలతీ లత, డా. ఘన్ సింగ్, డా. మహేందర్, అధ్యాపకులు డా. సుమతి, డా. ప్రసూన తదితరులు పాల్గొన్నారు.




## మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

### న్యూరో, కిడ్నీ, హృదయ సంబంధిత చికిత్సలు

### ఉచితంగా క్యాష్లెస్ సేవలు

*ప్రభాతవార్త సుబేదారి, 30 జూలై, 2025:*

రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా మెడికవర్ హాస్పిటల్, వరంగల్ వేదికగా అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. న్యూరో సర్జరీ, న్యూరాలజీ, కార్డియాలజీ, సీటీవీఎస్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, సర్జికల్ ఆంకాలజీ తదితర విభాగాలలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాష్లెస్ వైద్యం అందిస్తున్నారు. హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం సేవలందిస్తోందిదా. టి. సంజయ్ ,న్యూరో సర్జన్ డా. ప్రియాంక – న్యూరాలజిస్ట్ డా. షఫీ – కార్డియాలజిస్ట్ డా. శ్రవణ్ కుమార్ రాంపల్లి – కార్డియాలజిస్ట్ డా. లక్ష్మణ్ బరుపతి – యూరాలజిస్ట్డా. రవికిరణ్ – కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్ (దిగిజుల్)డా. శ్రవణ్ కుమార్ జోగు – నెఫ్రాలజిస్ట్ ఇవి కాకుండా మెడికల్ ఆంకాలజీ, జెనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ వంటి విభాగాల్లోనూ మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయి. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఇవన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటుంది.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**TENDER NOTICE**

The tenders are invited through eNivida portal for Annual Contract for providing Security Guards/ Peon at Area Offices under Regional Office, Secunderabad from Reputed Man Power Services. The Bid may be downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is **22.08.2025 at 2.00 P.M. and will be opened on same day at 2.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule/ website. Any changes will be placed only on NSC web-site.

No. 6(2)/HR/NSC-HYD/2025-26 GAJANAND SINGH
DATED 30.07.2025 REGIONAL MANAGER




# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ తెలిపారు. బుధవారం కాటారం మండలంలోని బొప్పారం, ఒడిపిలవంచ, గూడురు గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. బొప్పారం గ్రామంలో డెంగ్యూ కేసు పాజిటివ్ రావడంతో రెండు రోజుల క్రితం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో శానిటేషన్, డ్రై డే నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక గ్రామంలో పర్యటించి వివరాలు సేకరించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత గురించి, శానిటేషన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు, సబ్ యూనిట్ అధికారి టి.రమేష్ కుమార్, తలకోటి పరమేశ్వర్, కాపర్తి రాజు, ఊరుగొండ గోపి, కె.సతీష్, సభ్యులతో కలిసి గ్రామంలో పర్యటించి డ్రైడే నిర్వహించారు.



అదేవిధంగా దోమల మందు పిచికారి చేయించారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఒడిపిలవంచ సబ్ సెంటర్ గూడురు గ్రామంలో పర్యటించి వివరాలు సేకరించగా డెంగ్యూ కేసు నెగెటివ్‌గా నిర్ధారణ జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి, మహిళా హెల్త్ అసిస్టెంట్ సుజాత, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి

**-ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**

**-రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక**

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు బుధవారం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అండర్-16, అండర్-12 విభాగంలో రన్నింగ్ పోటీల్లో రాణించినట్లు పేర్కొన్నారు. అండర్-12 విభాగంలో మొదటి స్థానంలో జే.అభినాష్, రెండవ స్థానంలో అభిరామ్‌లు నిలిచారు. అండర్-16 విభాగంలో మొండి అనే విద్యార్థి రెండవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృపితులు అభినందించి మెమొంటో, శాలువాలతో సన్మానించారు. మున్ముందు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు కార్తీక్, వెంకటేష్, సమ్మయ్య, పున్నం, సంతోష్, స్వప్నలు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులకు కృతజ్ఞతలు

*పలిమెల, జూలై 30, ప్రభాతవార్త*



పలిమెల మండలం పలిమెల గ్రామానికి చెందిన దాసరి సంతోశ్ కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవిని కేటాయించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియామకమైన పంతకని తిరుమల-సమ్మయ్యకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఈ అవకాశం ఎంతో గొప్పదిగా భావిస్తూ, నాకు ఇచ్చిన ఈ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని మాటిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మాకు మద్దతుగా నిలిచిన మండల ప్రజలకు, నాయకులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఏఎంసీ చైర్‌పర్సన్ దంపతులకు ఘన సన్మానం

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*

కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పంతకాని తిరుమల-సమ్మయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా విలాసాగర్ యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో విలాసాగర్ యువజన నాయకులు పూసల శశికాంత్, బోడ లక్ష్మీరాజ్, బోడ పవన్, మంచినీళ్ల రాకేష్ తదితరులు ఉన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన వెంకటరెడ్డి

*మహాముత్తారం, జూలై 30, ప్రభాతవార్త*

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం

*మహదేవపూర్, జూలై 30, ప్రభాతవార్త*



కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఇర్షాద్ అహ ్మద్‌కు మహదేవపూర్ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మదీనా మజీద్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు అమీన్, మండల అధ్యక్షుడు ముజాహిద్, ఉపాధ్యక్షుడు అహ్మద్ ఖాన్, కార్యదర్శి ఖమర్ పాషాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ముస్లిం హక్కుల పోరాట సమితి సభ్యులు మాట్లాడుతూ..మండల మైనార్టీ సభ్యునికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాటారం వికలాంగుల సంఘం అధ్యక్షులు గౌని అశోక్

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.6,000 పింఛన్ వెంటనే పెంచాలని, తాడోపేడో తేల్చుకోవ డానికి వికలాంగులు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కాటారం టౌన్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా గౌని అశోక్‌ని నియమించడం జరిగిందని జిల్లా ఇన్చార్జి పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా మాచర్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు దేవక్క, కార్యదర్శిగా దక్షణాది మధుకర్, కోశాధికారిగా గుగులోత్ సామ్యూల్, ప్రచార కార్యదర్శిగా సుంకరి త్రినేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.6,000 పింఛన్ పెంచాలని దుమ్ము వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికలాంగుల పక్షాన మందకృష్ణ మాదిగ సైన్యం ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తే సహించేది లేదని అన్నారు. ఈనెల ఆగస్టు 13న హైదరాబాద్ రాష్ట్రాన్ని వికలాంగులతో అష్టదిగ్బంధం చేసి పింఛన్ పెంచే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వదిలేది లేదని అన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని వికలాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, యూత్ అధ్యక్షులు మంథని రవితేజ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెం జీపిలో 3త్రాగు నీటి బోర్ల ఏర్పాటు

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మూడు త్రాగునీటి బోర్లను ఏర్పాటు చేసినందుకు రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదపల్లి బీసీ కాలనీ, దేవరాంపల్లి ఎస్సీ, బీసీ కాలనీలలో త్రాగునీటి బోరు మోటార్‌లను ఏర్పాటు చేపించినందుకు గాను రేగులగూడెం గ్రామ పంచాయతీ ప్రజల తరపున మంత్రి శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.



## ఆరోపణలు కాదు..ఆధారాలతో మాట్లాడాలి

**-యూత్ కాంగ్రెస్ నాయకులు సుందిల్ల ప్రభుదాస్, భూపెల్లి రాజు**

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*

దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సుందిల్ల ప్రభుదాస్, భూపెల్లి రాజులు విమర్శించారు. తెల్లారి లేస్తే అధికార పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నంలో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ఆరోపణలు వాస్తవాలు అయితే ఆధారాలతో నిరూపించాలని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రస్థాయి నాయకుల నుండి మండల స్థాయి నాయకుల వరకు పది సంవత్సరాల కాలంలో నిరంతరం రాత్రి పగలు లేకుండా అక్రమంగా ఇసుకను అధిక లోడుతో తరలించేవారని, మంథని నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కూడా తను కట్టుకున్న రాజగృహ అక్రమంగా తరలించిన ఇసుకతోనే నిర్మించుకున్నాడని, ప్రభుత్వం అధికారం కోల్పోయాక కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకి సంబంధించిన లారీలు అక్కడోటి అక్కడోటి అధిక లోడుతో అక్రమంగా తిరుగుతున్నాయని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం పోలీస్ శాఖ వారు పట్టుకున్న లారీలు ఏ పార్టీ నాయకులకు సంబంధించిన వ్యక్తిదో నిరూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూస్తూ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకొని ఆధారాలతో నిరూపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు






## పోచమ్మ బోనాల పండగకు హాజరైన మాజీ చీఫ్ విప్

జులై 30, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్

:శ్రావణమాసం లో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం సంతోషదాయకమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 54 వ డివిజన్ పోచమ్మకుంట లో బుధవారం రోజున కుమ్మరి సంఘం వారు నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూగ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని తెలంగాణ లో ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామని



తెలిపారు.కార్యక్రమం లో కార్పొరేటర్లు సోదా కిరణ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, సంఘం నాయకులు కందికొండ వేణుగోపాల్, పైడిపాల అశోక్, శ్రీను, జనార్ధన్, సదానందం నాయకులు కేశోజు ప్రణయ్, శ్రీధర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అండ్ వైన్ షాప్ లు సమయపాలన పాటించాలి

జులై 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:బుధవారం హనుమకొండ స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షాప్స్ మరియు బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులతో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్ మరియు వైన్ షాప్ యజమానులు వారికి పర్మిషన్ ఉన్న టైంలోనే షాపులు తెరవాలని ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా వైన్ షాపుల మరియు బార్ షాపుల ముందు ఎవరు బహిరంగంగా మద్యం సేవించకుండా మరియు వాహనాలు సరైన క్రమంలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది, షాప్ లలో ఉండే సీసీ కెమెరాలు పని చేసే విధంగా చూసుకోవాలని తప్పనిసరిగా రెండు కెమెరాలు రోడ్డు వైపు ఉండేటట్లు ఏర్పాటు చేయాలని సీఐ మచ్చ శివకుమార్ బార్ అండ్ రెస్టారెంట్ మరియు వైన్ షాప్ యజమానులకు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి గారు చేసిన సేవకు బిక్షం పెట్టండి

జులై 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ముఖ్యమంత్రి గారు చేసిన పనికి బిక్షం పెట్టండి అంటూ వరంగల్ 2 డిపో రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుడు పాసిగంటి మనోహర్ తన ఆవేదనను ముఖ్యమంత్రికి పోస్టు ద్వారా తెలియజేసినట్లు స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. రిటైర్డ్ కార్మికులు ఎదురుకుంటున్న ఆర్థిక పరమైన సమస్యల గురించి "చేసిన సేవకు బిక్షం పెట్టమని అభ్యర్థన" అంటూ పోస్ట్ పంపినట్లు తెలిపారు. టీజీఎస్ ఆర్ టి సి కార్మికులకు గత ప్రభుత్వం లో ఎలాంటి న్యాయం జరుగలేదని మీరు పెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను పూర్తి విశ్వాసం తో నమ్మి వారి వారి యూనియన్ లను, వ్యక్తిగత పార్టీ లను, పక్కన పెట్టి అందరు ఒక్కటై వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సహా పూర్తిగా సహకరించిన విషయం మీడియా ద్వారా మరియు విభూ వర్గాల ద్వార ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నుండి అగ్ర నాయకుల వరకు తెలిసిన విషయమే అని అన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు 2017 పిఆర్సి ఏరియర్స్ ఇంతవరకు ఇవ్వలేదని, 2021 పి ఆర్ సి ఇంకా అమలు చేయలేదని, డి ఏ ఎరియర్స్ మరియు లీవ్ ఎన్క్యాష్మెంట్ గత ఆర్థిక పరమైన డబ్బులు నేటి వరకు అనగా దాదాపు 8 సం. ల నుండి అందక ఆర్థిక పరమైన ఇబ్బందులతో పెన్షన్ లేక, రావాలిన డబ్బులు రాక దాదాపు ఆర్టీసీ లో రిటైర్డ్ అయిన 16 వేల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ చేయలేక ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం యున్నది. ఏ పని చేయలేక వారి వృద్ధాప్యం వయస్సులో రోజు రోజుకు క్షీణించి పోతు ఆర్థిక భారాన్ని అనుభవించు చున్నారు. ఇది యదార్థం. ఆర్టీసీ లో ఉన్నతాధికారులు ఇలాంటి విషయాలను తమ దృష్టి కి తీసుక రావడం లేదని, తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నారని ఆర్టీసీ కార్మికుల ఆవేదన అని అన్నారు. ముఖ్యమంత్రి గారు దయచేసి దీనిని గమనించ గలరని మనవి. ప్రస్తుతం ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం ద్వార 200 కోట్ల మంది మహిళా సోదరీమణులు "0" టికెట్ ద్వార బస్సులలో క్షేమంగా ప్రయాణించి 6600 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థికంగా సహకరించారు అని మన ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఆర్టీసీ డిపోలలో సంబరాలు జరుపుకోమని ఆదేశించినారు. దానిని అధికారులు ముందుండి కార్మికులతో సంబరాలు జరిపించినారు. ఇచ్చిన హామీ ప్రకారంగా కార్మికులకు మాత్రం ఎలాంటి ఆర్థిక పరమైన సహాయము అందించలేదు. కావున రాష్ట్ర అధినేతగా ముఖ్యమంత్రి గా మీరు వెంటనే తగు చర్య తీసుకొని 2017 పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, అలాగే 2021 నూతన పిఆర్సి కి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని, ఆర్థిక పరమైన డబ్బులు చెల్లించి ఆర్టీసీ కుటుంబాలను ఆదుకోవాలని ఆర్టీసీ కార్మికుడు మనోహర్ ముఖ్యమంత్రిని కోరారు.

## విహారయాత్రకు వరంగల్ 2 డిపో నుండి స్పెషల్ బస్సు

జులై 30, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్



:తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాల ప్రకారం విహార యాత్ర ప్రయాణికుల కోసం వరంగల్ 2 డిపో నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజ్ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా ది. 03 08 2025 ఆదివారం రామప్ప, మల్లూరు, బోగత జలపాతం, మేడారం తదితర ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ బస్సు ద్వారా ఉదయం హన్మకొండ బస్టాండ్ నుండి 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు హనుమకొండ చేరుకుంటుందని డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్కరికి సందర్శనకు 600 రూపాయలు, అలాగే హాఫ్ టికెట్ 400 రూపాయలుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. యాత్రకు వెళ్ళే ప్రయాణికులు తమ తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఒకరోజు ఆనందంగా గడపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీటు రిజర్వేషన్ కొరకు 9959226048, 98668 32734 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవలసిందిగా వరంగల్ 2 డిపో మేనేజర్ ఎం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రైతులకు సరిపడ యూరియా పంపిణీ చేయాలి

ఐనవోలు,ప్రభాతవార్త

రైతులకు సరిపడా యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు.బుధవారం రై తు సంఘం మండల కమిటీ ఆ ధ్వర్యంలో తహసిల్దార్ కార్యా లయం ముందు ధర్నా చేపట్టా రు.తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి ప త్రాన్ని అందించారు.ఈ సంద ర్భంగా యూరియా కొరత మండలంలో ఎక్కడెక్కడ ఉందో నిర్దిష్టంగా అంచనా వేసి. రైతుల పేర్లు సేకరించి సమ స్యలు పరిష్కరించాలని తాసి ల్దారును ఆదేశించించారు .ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య మాట్లా డుతూ యూరియా రైతులకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుకు యూరియా కావాలంటే యూరియాతో పాటు నానో యూరియా మందులు అంటగ డుతున్నారని మండిపడ్డారు.సంవత్సరాల తరబడి డిఎస్ పెండింగ్ లో ఉన్న భూములను వెంటనే పరిష్కరించాలని డి మాండ్ చేశారు.సాదాబైనా మా ధరణి లో ఏర్పడ్డ రైతుల సమ స్యలు భూ భారత్ ద్వారా పరి ష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పరిష్కరించడంలో జా ప్యం చేస్తున్నారని ఆయన అ



న్నారు.వెంటనే సమస్యలు పరి ష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల మే కల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ప్ర భుత్వం అన్ని గ్రామాలలో భూ సర్వేలు నిర్వహించాలన్నారురైతుల సమస్యలపై రైతులకు పాసు పుస్తకాలు ఇచ్చిన వెం టనే రైతు భీమా చేయాలని అలాగే పీఎం కిసాన్ యోజన అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులుకేనారాయణరెడ్డి, కొరెడ్డిమండల గోపాలరావ ు,రామారావు ,ఆమనగంటి మైరాం రామ్ తదితరు లు పాల్గొన్నారు.

## రాయపర్తి శిబిరి సందర్శించిన డిఎంహెచ్ఓ

రాయపర్తి ప్రభాతవార్త జులై 30

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంద, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగశాయిపేటలో పర్యటించినారు. వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. వర్షాకాలంలో సాధారణంగా అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరోచనాలు బంక విరోచనాలు జ్వరం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి కలుషితముగాని నీటిని ఆహారాన్ని తీసుకోవాలని కోరినారు.అలాగే ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని కోరినారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది.



## ప్రజా సమస్యల పరిష్కారమేకమ్యూనిస్టుల లక్ష్యం

భువనగిరి రూరల్ జూలై 30 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కరించడమే కమ్యూనిస్టుల లక్ష్యం అని,రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సుందరీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** బందారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలిలను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బందారుపల్లి కూడలిలో "ఐ లవ్ యు" అనే సుందరీకరణ ను, గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర, రామప్పల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరిణి అంశాన్ని అలాగే తాడ్వాయి కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఈ పిఆర్ అజయ్ కుమార్, డిఈ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట..

ఒంటేరు.దేవరాజ్, జిల్లా పంచాయతీ అధికారి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాతవార్త,** ప్రస్తుత వర్షాకాల సీజన్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా, పరిసరాల పరిశుభ్రతకు, గ్రామపంచాయతీలు అభివృద్ధికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాలు మేరకు... గ్రామాల్లో చేపడుతున్న చర్యల అమలుకు కృషి చేస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు.దేవరాజ్ అన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

అన్ని గ్రామ పంచాయతీ లలో డ్రై డే ప్రతి బుధవారం, శుక్రవారం, తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ, , స్వయం సహాయక సభ్యులు, మల్టీపర్పస్ వర్కర్ తో ర్యాలీ తీయాలన్నారు. పరిశుభ్రత లేని ప్రాంతాలలో పారిశుధ్యం పై అవగాహన కల్పించాలన్నారు. రోడ్లు, మురుగు కాలువలలో నీరు లేకుండా చూడాలన్నారు. గ్రామ పంచాయతీ నందు. ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్ లలో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ ప్రేపరేషన్ తప్పనిసరిగా నిరంతరం చెయ్యాలన్నారు. ప్రతి రక్షిత మంచినీట ట్యాంక్ లు వారానికి ఒక సారి తప్పని సరిగా బ్లీచింగ్ తో క్లీనింగ్ చేయించాలని, ప్రతి నెల 1, 11, 21 తేది లలో మంచినీటి ట్యాంక్ క్లీన్ చేయించాలని తెలిపారు. ప్రతి రోజు మంచి నీటి వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్ నందు 10000 లీటర్ల నీటిలో 80 నుండి 100 గ్రాములు బ్లీచింగ్ కలిపి, క్లోరోస్కోప్



తో వాటర్ టెస్టింగ్ చేయించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ లో 100 ఆయిల్ బాల్స్ తయారు చేసుకొని స్టాక్ ఉంచుకోవాలి స్టాగ్ నెట్స్, వాటర్ పాయింట్ లలో ఆయిల్ బాల్స్ వెయ్యాలని సూచించారు. ఈ వర్ష కాలంలో ఎటువంటి అంటురోగాలు తలేత్తకుండా అన్ని పైప్ లైన్ ల లీకేజీ లు క్లియర్ చెయ్యాలనీ, ఎక్కడ కూడా త్రాగు నీరు కలుషితం కాకుండా చూడాలని, ప్రతి కాలనీ లో బ్లీచింగ్ చెల్లించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలన్నారు.

ప్రతి గ్రామపంచాయతీలో వారం వారం నిర్వహించాల్సి న షెడ్యూల్ తెలియజేశారు

**1) సోమవారం :** పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లులలో పిచ్చి మొక్కల తొలగింపు బయోఫిన్సింగ్ ఏర్పాట్లు చేయించాలి. అవెన్యూ ప్లాంటేషన్, డివైడర్ ప్లాంటేషన్ లో పిచ్చి మొక్కలు తొలగించడం, పాదులు చేయించడం వంటి కార్యక్రమాలు చేయాలి.

**2) మంగళవారం :** అన్ని గ్రామాల రోడ్లు, డ్రైనేజీ ల క్లీనింగ్ చేయించాలి.

**3) బుధవారము :** అన్ని రోడ్లులోని ప్లాస్టిక్ ఏరివేత చెయ్యాలి. గ్రామ పంచాయతీ ఎంట్రెన్స్, ఎగ్జిట్ పరిశుభ్రంగా తయారు చేయించడం, బోర్డ్స్ క్లీన్ చేయించడం మంచి పూల మొక్కలతో ప్లాంటేషన్ కోసం ప్రణాళిక చేసుకొని ఈ వర్షాకాలంలో మంచి మొక్కలు అనగా టెకోమా , గన్నేరు, బోగన్ విలియా, కానుగ వంటి మొక్కలు నాటించడం చేయాలి.

**4) గురువారం :** అన్ని స్కూల్ లు, హాస్టల్ లు, రెసిడెన్సియల్ స్కూల్ ల లో గల పిచ్చి మొక్కలు తొలగించడం. వంట రూమ్ క్లీనింగ్, టాయిలెట్స్ క్లీనింగ్, డ్రైనేజీ క్లీనింగ్, బ్లీచింగ్ చల్లించడం, యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ చెయ్యాలి.

**5) శుక్రవారం :** అన్ని గ్రామాలు ముఖ్యం గా వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత ప్లాస్టిక్ నిర్మూలన పై, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ప్రజలందరికీ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించాలి, ఈ కార్యక్రమంలో ఆశలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్ లు, గ్రామస్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనాలి.

**6) శనివారం :** ప్రతి గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుకోవడం, టాయిలెట్లను అందుబాటులోకి తీసుకురావడం, మంచి మొక్కలతో గార్డెనింగ్ చేయించడం చేయాలని తెలియజేశారు. ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, మండల ప్రత్యేక అధికారులతో, గ్రామపంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేస్తూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడతామని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు.దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# మద్యం షాపుకు పిసా గ్రామసభ ఆమోదం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త

వెంకటాపురం మండలంలో అధికారులు మద్యం షాపులకు పెసా గ్రామ సభలు నిర్వహించారు. అందులో భాగంగా నూగూరు గ్రామంలో మద్యం షాపు ఏర్పాటు కోసం బుధవారం నిర్వహించిన పిసా గ్రామసభలో ఏక గ్రీవంగా ఆమోదం లభించింది. మద్యం షాపు కావాలా... వద్దా?" అనే ఏక వాక్య తీర్మానాన్ని సమావేశంలో ప్రవేశపెట్టగా, గిరిజన ఓటర్లు చేతులెత్తి మద్దతు తెలపడంతో మద్యం షాపు ఏర్పాటుకు గ్రామసభ నుంచి అనుమతి లభించింది. దీనితో గ్రామ సభ అనుమతి లభించడంతో మద్యం షాప్ ఏర్పాటుకు నిర్వహణకు అధికారుల ముందడుగు వేసారు. గ్రామసభకు మండల అభివృద్ధి అధికారి రాజేంద్ర ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు, పీసా ఉపాధ్యక్షుడు మండెల వెంకటేశ్, మొబలైజర్ మనుబోతుల సురేష్, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గిరిజన ఓటర్లు పాల్గొన్నారు.



# మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ముమ్మరంగా వాహనా తనిఖీలు

పసర ఎస్. ఐ. అచ్చు కమలాకర్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మావోయిస్టులు తలపెట్టిన వారోత్సవాలు నేపథ్యంలో, ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు చర్యలలో భాగంగా మండలంలో గోవిందరావుపేట దుంపెల్లి గూడెం రహదారి, పసర మేడారం, అలాగే పసర లింగాల నుంచి వచ్చే వాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని, బుధవారం పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. తనిఖీలో భాగంగా అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మొదలుకావడంతో, పసర పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీ చేస్తున్నామని, ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే మార్గాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశామని, ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టామని, వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని, పసర ఎస్. ఐ. కమలాకర్ అన్నారు.

# ములుగు వార్త

## సిఐ ముత్యం రమేష్ ను సన్మానించిన బిజెపి నేతలు

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త,




వెంకటాపురం మండలం నూతన సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన ముత్యం రమేష్ ను వెంకటాపురం బిజెపి మండల కమిటీ సభ్యులు బుధవారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కి నిర్వచనంలా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్, నవీన్, ప్రశాంత్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక మోతాదు ఎరువులు వాడకం భూసారనికి నష్టం.

వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త



ఎరువులు పురుగుల పురుగుమందుల వాడకం అధికమైందని దానివల్ల భూమి తన సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు .రావపల్లి గ్రామంలో ప్రకృతి మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు వ్యవసాయ అధికారి నవీన్, వెలుగు రేఖ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లాల్సిన అవసరం ఉందని రైతులకు తెలిపారు. తమకున్న పొలంలో కొంతవరకైనా సహజ పద్ధతులతో తయారైన జీవామృతం పంచగవ్య లాంటి పదార్థాలతో రసాయన పురుగుమందుల అవసరాలు లేకుండా పంటలు పండించు కోవాలని సూచించారు. దీని వల్ల తమ ఆరోగ్యాలు కూడా మెరుగు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు రేఖ ఎన్జీవో ,సీఈవో రజిత, ట్రైనర్ సాంబయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి శ్యామ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటింటి సర్వే

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవా** ప్రజల ఆరోగ్యం దృష్ట్యా గ్రామాల్లో ఇంటింటి సర్వే ఎదిర ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. దానవాయి పేట గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.( గామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్యం అందించినట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ వైద్య కార్యక్రమంలో వైద్య అధికారి భాస్కర్, అనిష్ హెల్త్ సూపర్ వైజరు జ్యోతి, డిపిఎంఓ సత్యనారాయణ, ఏఎన్ఎం, ఆశ తదితరులు పాల్గొన్నారు.



# ఫామ్ ఆయిల్ పంటసాగు పై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

కె.ఎన్.బయో సైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన





**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ఫామ్ ఆయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. బుధవారం మండలంలోని జవహర్ నగర్ దగ్గరలోని కె.ఎన్ బయోసైన్స్!!ఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సరీ విస్తీర్ణం ఎన్ని ఎకరాలు, నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారు, ఎన్ని నాటుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి, ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన మొక్కలు ఉన్నాయా..? తదితర విషయాలపై జిల్లా ఉద్యాన అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం రైతులకు నర్సరీలో ఒక సంవత్సరం వయస్సు మొక్కలను పెంచి ఇవ్వగా, ఇంకా 1,17,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఒక మొక్క 1.2 మీటర్ ఎత్తులో, 12 ఆకులు కలిగి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో నాటించాలని ఉద్యాన అధికారులకు ఆదేశించారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని, నర్సరీ నిర్వాహకులకు, నర్సరీ కంపెనీ వారికి కలెక్టర్ ఆదేశించారు. అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచాలని నర్సరీ ఇంచార్జికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ ఇంచార్జి ఉద్యాన అధికారి జే శ్రీకాంత్, నర్సరీ నిర్వాహకుడు కర్ణాకర్, ములుగు, వెంకటాపూర్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను అండగా ఉంటాం, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మైలా జయరాం రెడ్డి.



**మంగపేట జూలై30, ప్రభాత వార్త.** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు బాధిత కుంటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్టు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి తెలిపారు.ఈనెల 30 వ తారీకు నాడు మంగపేట మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ అమ్మ లక్ష్మి ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండ లోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివ్వాస వద్ద కు వెళ్లి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ తో నేడు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య,మండల యువజన కాంగ్రెస్ నాయకులు..ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మన్, మూగల చంటి, కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ




**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 30:** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో డిగ్రీ, ఇంటర్మీ డియట్ చదువు తున్న విద్యార్థులకు తుపాకుల గూడెం నుండి ఏటూర్ నాగారం మండల కేంద్రం వరకు కళాశాలల సమయా నికి బస్సు సౌకర్యం లేక పోవడంతో , మరియు మారూమూల ప్రాంతలైనా మంగపేట ,వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి మండలాల విద్యార్థులు ఏటూరునాగారం వచ్చి చదువుకోవడానికి సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందు లు పడుతున్నారనీ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కళాశాలల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే జూనియర్ కాలేజీ విద్యార్థులకు డిగ్రీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులుఇబ్బంది పడుతున్నారనీ అన్నారు . కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ, బీసీ ఎస్ఎంఎస్ కాస్పొటిక్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నతాధికారులు ఐటిడి ఏ అధికారులు విద్యార్థుల సమస్యల పై స్పందించాలి అని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగరావు, రాకేష్ ,స్వామి ,ధనుష్ పాల్గొన్నారు

## కష్టంలో ఉన్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**మంగపేట జూలై30, ప్రభాత వార్త.** బి ఆర్ ఎస్ కార్యకర్తకు అండగా ఉంటామని, కార్యకర్త కు వైద్యానికి ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్థానిక నాయకులతో అందించారు. మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని ఒడిస్సా కాలనీలో నివాసముంటున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తబోయి నారాయణ క్యాన్సర్ కారణంగా కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్నీ గత రెండు రోజుల క్రితం కమలాపురం పర్యటనకు విచ్చేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబుకి తెలియజేసిన వెంటనే ఒడిస్సా కాలనీలోని వారి ఇంటి వద్దకు వచ్చి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయి అతని వైద్యానికి ఆర్థిక సహాయంగా రూపాయలు 5000 బోయి నారాయణ కుటుంబానికి బుధవారం అందజేశారు కమలాపురం గ్రామ కమిటీకి ఆధ్వర్యంలో అందించారు.ఈ సందర్భంగా కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా బీ ఆర్ టీ యు అధ్యక్షులు ఎస్కె ఖుర్బాన్ ఆలీ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, యాదన్న రాజయ్య, పబ్బోజు సత్యనారాయణ చారి, నడిగట్టు సాంబయ్య, మండల రవీందర్, ఎలవర్తి శ్రీనివాస్, యూత్ నాయకులు తుక్కాని ఉమేష్,శ్రీహరి, మహిళా కమిటీ నాయకురాళ్ళు తుక్కాని భాగ్యమ్మ, మెట్టు స్వరూప,పార్టీ నాయకులు చాపల సతీష్, గంగుల శ్రీనివాస్,ఫిరోజ్, ఎస్టీ సెల్ నాయకులు బొంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

పి హెచ్ సి పనితీరును పరిశీలించిన డిప్యూటీ డీఎం హెచ్ఓ క్రాంతి కుమార్.. ..



**ప్రభాతవార్త వాజేడు** వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఫార్మసీ, ల్యాబ్ , ఇన్ పేషెంట్, వార్డుని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతిరోజు ఓపి సేవలను ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిరంతరం హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించాలని ఈ రెండు నెలలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, కోటిరెడ్డి, చిన్న వెంకటేష్ స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఉన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 30:*

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటురూనాగారం ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు 6 8 2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు గిరిజన భవన్ ఏ టూర్ నాగారం నందు మెగా జాబ్ మేళా( ఎంపిక కార్యక్రమం )నిర్వహించడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిని చిత్ర మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ ,ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమా, బి ఫార్మసీ ,ఏఎన్ఎం, జీఎన్ఎం, ఎంబీఏ ,ఎంసీఏ ,బీటెక్ ,విద్యా ర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యా ర్హత జిరాక్స్ ప్రతులతో 6 8 2025 బుధవారం రోజున 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9490341911, 8008932159, 7981633716 ను సంప్రదించాలని తెలిపారు

## లక్నవరం సరస్సులో జలకల

మొదలైన పర్యాటకుల రాక



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక కేంద్రాలలో అతి ముఖ్యమైన పర్యాటక కేంద్రం లక్నవరం సరస్సు ఒకటి.గోవిందరావుపేట మండలంలోని లక్నవరం సరస్సు గత మూడు మాసాల నుండి లక్నవరం సరస్సులో నీరు లేక లక్నవరం పర్యాటక కేంద్రం బోసిపోగా, ఈనెల 23, 24, 25,26 భారీ వర్షాలు కురవడంతో, కురుస్తున్న వర్షాలకు లక్నవరం లో నీటిమట్టం బుధవారం నాటికి 28: ఫీట్లు4 ఇంచుల వచ్చి చేరడం తో, సరస్సులో జలకలతో ఆహ్లాదంగా ఉండడం వలన పర్యటకులు రాక మొదలైంది. బుధవారం నాడు పర్యాటకుల రాకతో లక్నవరం సరస్సులో బోటింగ్ కూడా ప్రారంభించడంతో తెలంగాణ నలుమూలల నుండి వచ్చిన పర్యటకులు కుటుంబ సభ్యులతో బోటింగ్ చేసి ఆనందంగా గడిపి తిరుగు ప్రయాణం చేసినారు.

# సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

**సింగరేణి కోల్ ఇండియా బొగ్గు సంస్థలను రక్షించుకుందాం...**

**కేటీకే 5 ఇంక్లైన్ గేట్ మీటింగ్ లో అప్పాని డిమాండ్...**



**భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త** భూపాలపల్లి ఏరియా కేటీకే 5ఇంక్లైన్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో ద్వార సమావేశానికి పిట్ కార్యదర్శి రాజు అధ్యక్షత వహించటం జరిగింది. సింగరేణి మరియు బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం వినియోగి స్తున్నది వారికి కనీస వేతనాలు , సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస వసతులు లేవు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ కూడా జరగక పోవడం సిగ్గుచేటు. సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు నేటి అమలుకావడం లేదనీ ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగింది. సంస్థ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతోంది. ట్రాన్స్కో-జెన్కో సంస్థల నుండి బకాయిలు విపరీతంగా పెరిగాయి.గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత నేటి ప్రభుత్వ హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగింది. బకాయిలు పెరిగినా, ప్రస్తుత ప్రభుత్వం కనీసంగా బొగ్గు బకాయిలు కూడా చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయింది.ఈ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి ఉమ్మడి వర్కింగ్ కమిటీ విస్తృతంగా చర్చించి, కార్మికుల ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థం పరిరక్షణ కోసం కార్మికులు మరియు ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్య క్రమాన్ని ప్రారంభిస్తూ నిర్ణయం తీసుకుంది. కార్మికులు అందరూ, యూనియన్స్ అతీతంగా కార్మికులు కార్యకర్తలు, ఈ పోరాట కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అప్పాని శ్రీనివాస్ సుజేందర్ కోరారు. ప్రధాన డిమాండ్లు:1. పర్మినెంట్ కార్మికుల సంఖ్య ఉత్పత్తి 50!! నికి కార్మికుల చేత జరగాలి.2. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, సీఎం పిఎఫ్ ఖాతాలు, వైద్యం, క్వార్టర్లు కల్పించాలి.3. బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి.4. సిఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్‌లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి.5. తెలంగాణ ప్రభుత్వం ..39,661.57 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి.6. చట్టబద్ధ బొగ్గు గనుల సేఫ్టీ/భద్రతా చర్యలు అమలు చేయాలి.7. కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలి.8. సింగరేణి, కోల్ ఇండియాలలో యూనియన్ వెరిఫికేషన్ ఒకే విధానంలో జరగాలి.10. సింగరేణి కార్మికుల ఇళ్ల పథకం, పెర్క్స్ పై ఐటి రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలి.కేటీకే 5 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజంధర్, బ్రాంచ్ కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్, రాసకట్ల నరసింహారావు, కేంద్ర కమిటీ సభ్యులు పొన్నాల మల్లేష్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్తూరు మల్లేష్, లక్ష్మణ్, బ్రాంచి కోశాధికారి రఘుపతి రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ అనిల్, మచ్చ కట్ల శ్రీనివాస్ ముఖ్య నాయకులు రాసకట్ల సాగర్, సాంబన్న తదితరులు పాల్గొన్నారు.




## మానవ అక్రమ రవాణా రహిత సమాజం నిర్మిద్దాం

**భూపాలపల్లి, జులై 30, ప్రభాతవార్త** ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యఅతిథిగా సిఐ నరేష్ జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని భూపాలపల్లి టౌన్ లోని పాఠశాలల విద్యార్థులకు ప్రజలకు అంబేద్కర్ సెంటర్లో ర్యాలీతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో కోఆర్డినేటర్ నేటి బాలలే రేపటి పౌరులు బాలల రక్షణ రోజురోజుకు కరువైపోతుందని బాలబాలికలు అపహరణకు గురవుతున్నారని, భద్రత గల భారతదేశ నిర్మాణానికి బాలబాలికలే పునాదులని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి ప్రథమ బాధ్యతని అందుకోసం అక్రమ రవాణా లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సామాజిక మాధ్యమాలతో ప్రజల్లో అవగాహన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, బాలల అత్యవసర సేవల సమన్వయ అధికారి గుర్రం తిరుపతి, ఎన్జీవో మండల సమన్వయ అధికారులు పారునంది సదానందం, సామల శ్రీలత, కోమల, పోలీస్ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల యజమాన్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్యేకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రూ.42.64 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కోర్సులు మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదే విధంగా, రెండేళ్ల కాల పరిమితితో ఉన్న



కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నా యని, నియోజకవర్గం విద్యా ర్థులు ఇటి అవకాశాన్ని సద్వి యాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు ఉదయం మంజూరు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో కోర్సుల వివరాలను తెలిపే గోడపత్రికని ఆవిష్కరించారు.

## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా మాక్ అసెంబ్లీ ఎన్నికలు



**గణపురం జూలై 30 ప్రభాత వార్త** మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో బుధవారం మాక్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఓటర్లచే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియను ఎన్నికల వ్యవస్థగా పేర్కొంటారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగే ఎన్నికల విధానం ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణలో విద్యార్థులు కీలక భాగస్వామ్యం పోషించే వీలుగా మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియను కొనసాగించామని, తద్వారా పాఠశాలలో కల్పించే మౌలిక వసతుల పట్ల, విద్యార్థుల క్రమశిక్షణ ఉల్లంఘన పట్ల సవరణలు చేయడానికి వీలుంటుందని విద్యార్థుల్లో నాయకత్వపటిమను పెంపొందించవచ్చునని తెలిపారు బాలుర స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.సిద్ధార్థ,అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎస్.రోషన్ బాలికల స్కూల్ ప్యూపిల్ లీడర్ ఆర్.నిత్య శ్రీ అడిషనల్ స్కూల్ ప్యూపిల్ లీడర్ జి.సాన్వి లు ఎన్నికైన వారికి పుష్పగుచ్ఛం అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్,ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిఇటి లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య సలహా సూచనలు

*భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ విషయంలో డాక్టర్ పద్మజ సలహాలు సూచనలు అంద జేశారు. విద్యార్థులు ప్రతిరోజు 8 నుండి 9 గంటల వరకు నిద్రపోవాలని తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. దంతాల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి, ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయితో యువకుడు అరెస్ట్

**భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త** భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ,భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన అనపర్తి రాజేష్ బుధవారం ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చేసిన తనిఖీలో అతని వద్ద 1300 గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైంది. ఇదే నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి , నిందితుడిని రిమాండ్‌కు తరలించి నామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై సమాచారం అందించాల్సిందిగా భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ ప్రజలకు సూచించారు .



## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త** నాయి బ్రాహ్మణ సేవా సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని మంగళవారం నూతనంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా భూపాలపల్లికి చెందిన కురుమిళ్ళ శ్రీనివాస్,మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నడిగోటి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కురుమిళ్ళ శ్రీనివాస్, నడిగోటి రాము మాట్లాడుతూ జిల్లాలోని నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం దిశగా పనిచేస్తామని చెప్పారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్, రాము, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు భూపాలపల్లి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీ ఎన్నుకున్నట్లు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అధ్యక్ష కార్యదర్శులు శాలువాలతో సన్మానించి స్వీట్ తినిపించి అభినందించారు.

# మద్యం దుకాణాలతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*

ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ప్రతి ఊరికో వైన్స్ పట్టణానికో పబ్ నే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఏఐఎఫ్‌డిబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల రాగసుధ డిమాండ్ చేశారు. బుదవారం ఆమె మాట్లాడుతూ ఒకవైపు మద్యం, గంజాయి ఉచుల్లో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుటుంటే వారి భవిష్యత్తును మరింత అందకారం చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి కేసిఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తానని బూటకపు హామీలు ఇచ్చి నేడు



వాటిని విస్మరిస్తూ 2వేల మద్యం షాపులు, 500 బార్‌లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలూ బంధాలు విచ్ఛిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలపైన దాడులు, హింస పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, యువత ఆరోగ్యం నాశనం అవుతుందని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి త్రాగుబోతులుగా తయారు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యం దుకాణాలు వద్దు- ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మహిళలకు భద్రత కల్పించాలని, మా ఊరిని మద్యం అనే మాయలోకానికి లాగొద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత

*నర్సంపేట, జులై 30, ప్రభాతవార్త*

మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలలో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి సహకారంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరం, వ్యాపరాంలో కొనే వారు అమ్మేవారు, వస్తువులు ఉన్నట్లుగానే



మానవ అక్రమ రవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారన్నారు. ఈ అక్రమ రవాణాకు ఎక్కువగా మహిళలు, ఆడపిల్లలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు అయితే పోలీస్ 100 ఆడపిల్లలు అయితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌లకు సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలిపారు. బెరించడం బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం మోసం చేయడం, అపహరించడం, అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్ట ప్రకారం నేరం. అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు చట్టప్రకారం జీవితకాల జైలు శిక్షకు అర్హులు. అక్రమ రవాణాను అర్టికట్టడానికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం బాలబాలికలచే అక్రమ రవాణా నష్టాలు, జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలు వాల్‌పోస్టర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్‌గౌడ్, పాఠశాల డైరెక్టర్ జావీద్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా, ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన తొలగింపులు

## -అధికారులతో వ్యాపారస్తుల వాగ్వివాదం

*దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త*

పట్టణంలోని ఫుట్ పాత్‌లపై అక్రమ తొలగింపులు రెండో రోజు కొనసాగాయి. ట్రాఫిక్ నిబంధనలు, పార్కింగ్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల ఫుట్‌పాత్‌లపై అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చిరువ్యాపారుల దుకాణ సముదాయాలతో పాటు షాపుల ముందు ఉన్న రేకుల షెడ్‌లను తొలగించారు. కాగా బుదవారం పట్టణంలోని అంగడి రోడ్డు సెంటర్‌లో మహాలక్ష్మి ఆటో మొబైల్ షాపు ముందు అక్రమంగా నిర్మించిన రేకలను తొలగించే క్రమంలో షాపు యజమాని మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ముందస్తు సమాచారం లేకుండా తొలగింపులు ఎలా చేపడుతారని వరంగల్ రోడ్డులో ఉన్న సముదాయాలను ఎందుకు తొలగించడం లేదని అవి మీకు కండ్లకు కనపడటం లేదా అని అధికారులపై దురుసుగా ప్రవర్తించడంతో స్థానిక సిఐ రఘుపతి, కమీషనర్ భాస్కర్‌లు మాట్లాడుతూ పట్టణంలో రహదారి వెడల్పు అవసరంతో పాటు ప్రజల అవసరాలు పార్కింగ్ సమస్యను తీర్చాలనే ఉద్దేశంతో ఫుట్‌పాత్‌లపై ఉన్న అక్రమ నిర్మాణాలను



తొలగిస్తున్నామని అందరికి వర్తించే రూల్ మీకు కూడా వర్తిస్తుందని తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజి వరకు జెసిబితో పనులు చేస్తూ నిర్మాణాలను తొలగించారు. ఇదిలా ఉండగా పలువురు వ్యాపారస్తులు మాట్లాడుతూ ముందస్తు సమాచారం ఇచ్చి తొలగిస్తే బాగుండేదని అకస్మాత్తుగా జెసిబితో తొలగింపులు చేపట్టడం వల్ల చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నారని పలువురు ఆరోపించారు.

# దనుర్వాతం రాకుండా టీకాలు వేయించాలి

*దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త*



దనుర్వాతం రాకుండా చిన్నపిల్లలకు టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో బుదవారం చిన్నపిల్లలకు దనుర్వాతం టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10, 16 సంవత్సరాల పిల్లలకు ఒకసారి టీకాలు వేయించుకుంటే కోరింత దగ్గు రాదన్నారు. ఈ టీకాలు వేయించుకుంటే పిల్లల ఎదుగుదల ఆరోగ్య వంతంగా ఉంటుందన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# రైతులు యూరియాను మోతాదులో వాడాలి

*దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త*

రైతులు యూరియాను మోతాదులో వాడాలని నర్సంపేట ఏడిఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం, వెంకటాపురం, నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల యూరియా బస్తాల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులను ఎక్కువగా వాడటం వలన నేల స్వభావం దెబ్బతింటుందన్నారు. నిర్దేశించిన మేరకే పంటలకు ఎరువులు వేయాలన్నారు. అనంతరం ఎరువుల నిల్వల కొనుగోళ్ల రిజిస్టర్లను పరిశీలించారు. సబ్సిడీ ఎరువులను దారిమళ్లించిన బ్లాక్ మార్కెట్‌కు తరళించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డులను తప్పకుండా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవి, ఏఈవోలు వైజయంతి, విజయ్‌కుమార్, రాజేష్, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, సిబ్బంది, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం

## -చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి



*చెన్నారావుపేట, జులై 30, ప్రభాతవార్త*

స్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం అవుతున్నందున బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్‌వన్ కాలనీ వాసులు అన్నారు. ఈ మేరకు నర్సంపేట ఆర్డీవోకు బుదవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీ పరిధిలో 1971 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ మాధవరావు కాలనీవాసులు చనిపోతే కననం చేసేందుకు భూమి కేటాయించారన్నారు. కాగా అట్టి భూమిని చెన్నారావుపేటకు చెందిన కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారన్నారు. క్రమేణా భూమిని చదును చేసి వ్యవసాయానికి వాడుకుంటున్నారన్నారు. కాగా స్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురవుతుంటే రానున్న రోజుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాలని పెద్దలు బర్ల దేవదాసు, కందిక సునిల్‌కుమార్, నర్మెట్ట సాంబయ్య, కన్నం ప్రభాకర్, నర్మెట్ట యాదగిరి, సాదు నర్సింగరావు, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, పృద్వీరాజ్, రమేష్, అశోక్‌కుమార్, అజయ్, రాజేష్, కనకయ్య, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ గృహ భూమిపూజ చేస్తున్న పిసిసి సభ్యులు



*నెక్కొండ, జులై 30, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బొమ్మెర కిరణ్ భూమి పూజ కార్యక్రమానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిష్‌రెడ్డిలు మంగళవారం భూమి పూజ చేశారు. నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బొమ్మెర కిరణ్ భూమి పూజ కార్యక్రమానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట, కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



*నెక్కొండ, జులై 30, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మహాలక్ష్మి ఐరన్ హార్డ్వేర్ జితేందర్‌రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ పేదకుటుంబానికి ఇల్లు కాంగ్రెస్‌పార్టీ వల్లే సాధ్యం


*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*

పేద ప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణంలోని 14,15వ వార్డులలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా పేదప్రజలకు అండగా నిలిచి అర్హులైన ప్రతిపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందని జనగామ వ్యవసాయ మార్కెట్



కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. ఇల్లుమంజూరైన లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఏ మతమైన, ఏ పార్టీ అయినా అర్హులైనా ప్రతిపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనచరిత్ర ప్రజా ప్రభుత్వందేనని అన్నారు. అనంతరం స్థానిక 2వ వార్డులో కళ్లెం హరిపిత ప్రభుత్వం తరుపున మొదటి బిల్లు ఒకలక్ష రూపాయలు వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, వివిధ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజమ్, మల్లోజు గిరి, సంజీవ్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్‌కుమార్, సిద్ధంశివ, వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గూగిళ్ళ శ్రీధర్, రామగల్ల అభినయ, రాజు, అరవింద్ పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు



*బచ్చన్నపేట, జూలై 30 ప్రభాతవార్త :*

సామాజికవేత్త, కాంగ్రెస్‌పార్టీ మండల సీనియర్‌నాయకుడు జంగిటి విద్యానాథ్ జన్మదినోత్సవం సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి లను హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, యువకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాల ఆధ్వర్యంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రధాన అనుచరుడు , కాంగ్రెస్‌పార్టీ జననేత, సామాజికవేత్త, మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, వారి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదర్శంగా తీసుకొని మండలంలో ప్రతిగ్రామంలో కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన పథకాలు పేద ప్రజలకు నేరుగా అందేవిధంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలమేరకు కృషిచేస్తానని తెలియజేశారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేడుకల్లో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గుట్ట ఛైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, గాలి కృష్ణ, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్, వంచ వెంకటరెడ్డి, బదుకోలు శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ఎండి.గౌస్, అంబాల ఆగయ్యగౌడ్, కళ్లెం రమేష్, పస్తం పోశయ్య, సిరిపాటి రామదాస్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మాచారి, తమ్మడపల్లి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌నగర్ గ్రామశాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చిన్నరామచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, నక్కవనిగూడెం ఐలయ్య, కొన్నే సిద్ధిరాములు, లింగంపల్లి సత్తయ్య, మన్సాన్‌పల్లి సత్తయ్య, పడమటి కేశవాపూర్ సంతోష్‌రెడ్డి, బసిరెడ్డిపల్లి కనకయ్య, కేసిరెడ్డిపల్లి రమేష్, లక్ష్మాపూర్ చిలుక ప్రవీణ్, మండల మహిళాశాఖ అధ్యక్షురాలు ఆమ్రాజ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

---

# మున్సిపల్ కార్యకలపాలు విస్తృత పర్చాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 30 ప్రభాతవార్త :*

మున్సిపల్ కార్యకలాపాలు విస్తృత పర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీలో పర్యటించి చేయూత పెన్షన్స్ లో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న ముఖచిత్రంతో గుర్తింపు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి మున్సిపల్ కార్యకలాపాలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు వెంటనే



చేపట్టాలన్నారు. లబ్ధిదారులు మహిళా సంఘాలలో సభ్యులను ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. చేయూత ఫెన్షన్ లబ్ధిదారులు ఆందోళన చెందరాదన్నారు. పెన్షన్లలోని వస్తున్న సాంకేతిక సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ ఆదాయం పెంచేందుకు ప్రణాళిక పరంగా



ముందుకు వెళ్లాలన్నారు. పారిశుధ్య పనులు చేపడుతూ సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు, మహిళాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తహసీన్ పదవీ విరమణ సన్మానం

*జనగామ రూరల్, జూలై 30 ప్రభాతవార్త :*

జనగామ మండలం వడ్లకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ తహసీన్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జనగామ మండల విద్యాశాఖఅధికారి గురజాలశంకర్ రెడ్డి, టిపిటిఎఫ్ సంఘ పూర్వ అధ్యక్షులు ఎర్రం రెడ్డి నరసింహారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ



ఛైర్పర్సన్ నామాల సంతోషరాణి వివిధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ మండల విద్యాశాఖ అధికారి గురిజాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తహసిన్ అంకితభావంతో, నిబద్ధతతో, ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందజేసి ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. టిపిటిఎఫ్ పూర్వఅధ్యక్షులు ఎర్రంరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ తహసీన్ విద్యాబోధనే కాకుండా ఉపాధ్యాయుల సమస్యసాధనలో తనవంతు కృషి చేశారన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం మాధవిలత, రాజశ్రీ, రాజేశ్వర్, సుకన్య, నిమ్మ రామ్‌రెడ్డి, కవిత తహసీన్ ను పూలమాల, మెమెంటో, శాలువా, సన్మాన పత్రంతో సన్మానించినారు.

## జనగామ వార్త

# మలేరియా-ఫైలేరియా అడిషనల్ డైరెక్టర్ ఆకస్మికపర్యటన

*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*

తెలంగాణ మలేరియా-ఫైలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ నాయక్ జనగామ జిల్లాలో బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా తెలంగాణ హాబ్‌ను సందర్శన చేశారు. ల్యాబ్ పరికరాలు అన్ని ఉపయోగిస్తున్నారా అని అడిగారు. డెంగ్యూ కేసు పాజిటివు వివారాలు అడిగి, వాటిని ఏ విధంగా నిర్ధారణ చేస్తున్నారని తెలుసుకున్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ పథలాజి విభాగధిపతి, మైక్రో బయలజీ విభాగధిపతి, మలేరియా ప్రోగ్రాం అధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారితో కలిసి సమీక్షా నిర్వహించారు. ఇక్కడ అన్ని విభాగాలను సమన్వయంతో పని చెయ్యాలని సుచించారు. పీహెచ్‌సీ కూనూర్‌ను సందర్శించి అక్కడి ల్యాబ్, ఫార్మాసి, డెంగ్యూ పాజిటివ్ వ్యక్తితో మాట్లాడారు. పీహెచ్‌సీ ఘనపూర్ స్టేషన్ నుండి మెడికల్ ఆఫీసర్స్ ప్రోగ్రాం అధికారులతో గూగుల్‌మీట్ ద్వారా సీజనల్ డిసిస్ పైన సమీక్ష నిర్వహించి, డెంగ్యూవ్యాధి వచ్చినప్పుడు చేపట్టిన చర్యలపై వైద్యాధికారులను, సబ్ యూనిట్ అధికారులను ప్రశ్నించారు. స్ప్రేవిధానం, అంటి లార్వా పద్ధతులను, డెంగ్యూ పాజిటివ్ వచ్చినప్పుడు చేపట్టిన చర్యలు సరైన రీతిలో చేపట్టాలని, విధులలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



*జనగామ టౌన్, జూలై 30 ప్రభాతవార్త :*

ప్రతీ వాహనదారులు నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని, లేనియెడల చర్యలు తప్పవని సీఐ పి.దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం జనగామ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట, జనగామ చౌరస్తాలో సీఐ పి.దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా వాహనం, డ్రైవింగ్‌చేస్తున్న మైనర్లను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అదేవిధంగా వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే నష్టపోతారని, దీంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులపాలవుతారని కౌన్సిలింగ్ నిర్వహించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై ట్రిపుల్‌రైడింగ్ చేస్తే జరిమానాతోపాటు కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే యువత గంజాయి వంటి మత్తుపదార్థాల వంటి వాటికి బానిసకాకుండా ఉండాలని, ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో వందకు డయల్ చేయాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలు తనిఖీలుచేసి పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. తనిఖీలో ఎస్ఐ భరత్, ఎస్ఐ చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

*తుర్కపల్లి జూలై 30 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 66,67 ,68,69 లో స్థానిక సంస్థల ఎన్నికల శక్తి కేంద్ర ఇన్చార్జిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత

చెన్నారావుపేట, జులై 30, (ప్రభాతవార్త)

పార్టీలో చేరి సమర్థవంతంగా పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నాయిని శ్రీనివాస్ బుధవారం బిజెపిలో చేరారు. ఆయనకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి గ్రామ



స్థాయి నుండి క్రమేణా బలపడుతుందన్నారు. కార్యకర్తలు, నాయకులు, ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలువు కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్రరాజు, దామరుప్పుల శ్రీను, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వీరమల్ల మహేందర్, అక్కల్‌చెడ గ్రామ బూత్ అధ్యక్షులు కాటి హరీష్, పడిదం హరికృష్ణ, బాదావత్ సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మోడి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

నర్సంపేట, జులై 30, (ప్రభాతవార్త)

కేంద్రంలోని బిజెపి కూటమి మోడి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ ప్రభుత్వ ఇధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, రైతాంగానికి పిలుపునిచ్చారు. బుధవారం ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి



మాట్లాడుతూ గతంలో మోడి ప్రభుత్వం చేసిన వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రైతాంగం పోరాడిన ఫలితంగా రద్దు చేసిందని మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడి తిరిగి అవే నల్ల చట్టాలను నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ చట్టం ద్వారా ప్రవేశపెట్టబోతున్నాడని ఆయన అన్నారు. ఈ చట్టం కార్యరూపం దాలిస్తే మళ్లీ దేశ రైతాంగ పరిస్థితి అదోగతి పాలవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 13వ జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బోగి సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మెడ సాంబయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య, అబ్బురబోయిన ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో విలువైనది



-బాలాజీ పాఠశాలలో మాక్‌పోలింగ్

నర్సంపేట, జులై 30, (ప్రభాతవార్త)

ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని బాలాజీ విద్యా సంస్థల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్ అన్నారు. బుధవారం బాలాజీ విద్యాసంస్థలైన అక్షర ద స్కూల్, బిట్స్ స్కూల్లో పోలింగ్(మాక్ఎలక్షన్) కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎంలు జ్యోతి, భవానీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 42మంది విద్యార్థులు నామినేషన్ వేశారు. ఇందులో ఎస్‌పిఎల్ పదవి కోసం 10మంది విద్యార్థులు ఏఎస్‌పిఎల్ పదవి కోసం 11 మంది విద్యార్థులు క్యాప్టెన్ కోసం 11 మంది విద్యార్థులు వైస్ కాప్టెన్ కోసం 10మంది విద్యార్థులు నామినేషన్ వేసి ఎన్నికల బరిలో నిలుచున్నారు. పోలింగ్ ఉదయం 10:40 నుండి ఒంటిగంట వరకు జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి వరుస క్రమంలో ఈవీఎం మిషన్లో తన ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ విద్యాసంస్థల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్ ఏవో సురేష్, బాలాజీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామరాజు ఓటు హక్కులు వినియోగించుకొని ఓటు యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్స్ హారిణి, కణ్యాణి, శ్వేత, డి.అనిత, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, జులై 30, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అట్టాడుగు వర్గాల అభివృద్దే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే



దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందేవిధంగా చేస్తున్నామన్నారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన మండల కాంగ్రెస్ కమిటి అధికారులను కలిసి ఎంపిడివో డా.లెక్కల అరుందతి తహసీల్దార్‌రాజేశ్వర్‌రావు, ఎస్ఐ దేవేందర్‌లను శాలువాలతో బోకేలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్‌నాయక్, ఉపాధ్యక్షులు నల్ల వెంకటయ్య, కామ శోభన్‌బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ మాజీ ఎంపిటిసి బొల్లపల్లి రాము, నియోజకవర్గ యూత్ నాయకులు శివాజీ, ఇండ్లె మధుసూదన్, గిన్నె నర్సింహస్వామి, విరాట్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట సోషల్ వెల్ఫేర్‌లో స్పాట్ అడ్మీషన్లు

నర్సంపేట, జులై 30, (ప్రభాతవార్త)

పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ఉన్న ఖాళీగా సీట్లను భర్తీ చేయుటకు నేడు(31-7-25) గురువారం స్పాట్ అడ్మీషన్ తీసుకోవడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కే.వీ.చలపతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందుకు టెన్త్ క్లాస్ మెమో, ఒరిజినల్ టీసీ, కులము, ఆదాయము, సర్టిఫికెట్‌తో నర్సంపేట సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు)లో హాజరుకావాలని, సీఈసీ లో ఎస్సీ కేటగిరిలో 20 ఖాళీలు, ఎస్టీ కేటగిరిలో 2 ఖాళీలు, బీసీ కేటగిరిలో 5 కేజీలు, ఓసీ కేటగిరిలో 2 ఖాళీలు, మైనార్టీ కేటగిరిలో 1 ఖాళీలు, హెచ్ఈసీలో ఎస్సీ కేటగిరిలో 21 ఖాళీలు, ఎస్టీ కేటగిరిలో రెండు ఖాళీలు, బీసీ కేటగిరిలో నాలుగు ఖాళీలు, ఓసీ కేటగిరిలో రెండు ఖాళీలు, మైనార్టీ కేటగిరిలో ఒక ఖాళీ ఉన్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మీషన్స్ కొరకు విద్యార్థులు ఉదయం 9గంటలకల్లా కళాశాలకు అడ్మీషన్ పొందాలని తెలిపారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## నెక్కొండలో చోరి

నెక్కొండ, జులై 30, (ప్రభాతవార్త)



గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం నెలకొంది. నెక్కొండ గ్రామంలోని బస్టాండ్ వెనుక వైపు ఉన్న షెటర్స్‌లో సోమవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అందాజ 34 తులాల వెండి వస్తువులు దొంగలించినట్లు వాటి విలువ అందాజ రూ.30000 ఉంటుందని ఇట్టి విషయంలో తోర్గర్ పద్మ ఆమె తమ్ముడు అదనియ గోపిసింగ్ ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



ఖానాపురం, జులై 30, (ప్రభాతవార్త)

శ్రావణమాసం శుక్లనాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పండితులు శివ ఆధ్వర్యంలో నాగేంద్రస్వామికి భక్తులచే విశేషంగా పంచామృత అభిషేక అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి గడియ కూడా అమృతమైనదని అన్నారు. నాగపంచమి పురస్కరించుకొని ఉదయం నుండే భక్తులందరు మండలంలోని అన్ని దేవాలయాల్లో విశేషంగా పూజలు జరిపించినట్లు ఆయా దేవాలయాల పండితులు తెలిపారు.

## హత్యకి పాల్పడిన వ్యక్తికి జీవితఖైదు

నెక్కొండ, జులై 30 (ప్రభాతవార్త)

మండలంలోని బుదరావుపేట గ్రామ శివారులో గల బోద్యతండాకు చెందిన కున్సోతు రవిని హత్య చేసిన బుదరావుపేట గ్రామానికి చెందిన దావుద్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు మంగళవారం కోర్టు తీర్పు ఇచ్చింది. 2021లో దావుద్ వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కున్సోతు రవిని తన వ్యవసాయ బావిలో చంపి పడేసిన కేసు విషయంలో మంగళవారం హన్మకొండ జడ్జి మనిష శ్రావణ్ హంతకునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడమైనది. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడం వల్ల మృతుని తల్లి వీరమ్మకు 8లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని తీర్పునిచ్చారు.

## మనస్తాపంతో రైతు ఆత్మహత్య

నర్సంపేట, జులై 30 (ప్రభాతవార్త)

మోసం చేసి ఓ రైతు భూమిని అక్రమంగా పట్టా చేసుకోవడంతో ఆ రైతు మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మహేశ్వరం గ్రామంలో జరిగింది. ఎస్ఐ అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిదురాల వీరస్వామి(50) అనే రైతుల అవసరం కోసం నర్సంపేటకు చెందిన సృజన్ విజయ్ అనే వ్యక్తులను ఆశ్రయించారు. వీరస్వామిని పట్టణానికి చెందిన సుజాత అనే మహిళ వద్దకు తీసుకెళ్లారు. వీరస్వామి తన భార్య పేరుమీద ఉన్న ఆరు ఎకరాల భూమిని తనఖా పెడతా అప్పు కావాలని చెప్పడంతో వీరస్వామి ఆమె దగ్గర రూ.4లక్షలు అప్పుగా తీసుకున్నారు. సుజాత తనఖా పెట్టిన భూమిని వీరస్వామికి చెప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో మోసపోయానని తెలిసి మూడు రోజుల క్రితం గడ్డిమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు చికిత్స పొందుతూ ఎంజిఎంలో మృతిచెందాడు. దీంతో మోసం చేసిన విజయ్, సృజన్, సుజాతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**డిండి, జూలై 30, ప్రభాతవార్త** దేవరకొండ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తనదేనని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలోని వంగాల అనసూయమ్మ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు రైతులతో కలిసి విడుదల చేశారు. అదేవిధంగా డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు అని పేర్కొన్నారు. ఒక దేవరకొండ నియోజకవర్గంలోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన విషయమన్నారు. ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నా





మన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ విద్య పొందాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొనసాగుతుందని ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థుల ఆశయాలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ ఛార్జీలను 40!! పెంచి ఉత్తమ పోషణ మెనూను అమలు చేస్తున్నామని, భావ స్వేచ్ఛకు తమ ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పల్లె సీమల అభివృద్ధికి విద్యే మార్గం. అంతర్జాతీయ పోటీకి తగినట్టుగా ఇంగ్లీష్ మీడియం విద్యా అవకాశాలను విస్తరిస్తున్నామన్నారు. యూనివర్సిటీలలో అవసరమైన సదుపాయాల కోసం, ఓపెన్ ఆడిటోరియంలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. విద్యా రంగంలో సమూల మార్పు కోసం మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని, యువత భవిష్యత్తు వెలుగులు నింపే దిశగా ప్రతి అడుగూ ప్రగతికి చిహ్నంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఈఈ ఎలమందయ్య, డీఈ శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్, ఎంపీడీవో ఎస్సీ వెంకన్న, మండల తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ గోపియా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శీను, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది సాయి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, రామ్ కిరణ్, బుచ్చిరెడ్డి, లక్ష్మి తిరుపతి, మైనుద్దీన్ మేకల కాశన్న, రేఖ్యా నాయక్, లక్పతి నాయక్, గుర్రం రాములు, వావిళ్ళ సలయ్య, పొలం లక్ష్మణ్, మందుల పోశాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ రాజకీయాల నుండి వాస్తవ రాజకీయాల వరకు గ్రామ సంగ్రామం పిలుస్తోంది

రాచకొండ రమేష్ గౌడ్...!!

**ప్రభాత వార్త కేతేపల్లి జూలై 30** స్థానిక సంస్థల పాలన అనేది నేడు పుట్టింది కాదు, నాటి చోళుల కాలం ప్రత్యేక అభివృద్ధి కమిటీలో తాటాకులపై రాతలు వయస్సు పరిమితి, నిబంధనలు, కాకతీయుల కాలంలో గొలుసుకట్టు చెరువుల నిర్మాణం, బ్రిటిష్ కాలంలో లార్డ్ రిప్పన్ సంస్కరణలు కాంగ్రెస్ పార్టీ లాహోర్ తీర్మానంలో స్థానిక సంస్థల అంశం ప్రస్తావన, స్వాతంత్ర తర్వాత వివిధ రకాల కమిటీలు, కమిషన్లు 73వ రాజ్యాంగ సవరణ, 2018 పంచాయతీ రాజ్ చట్టాలు వరకు స్థానిక పాలన రూపాలు మారుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం మాత్రమే ఉద్దేశంగా ఏర్పాటు చేయబడింది, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యంఅన్ని రకాల పౌర సౌకర్యాలు ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ శాఖలు అమలుపరుస్తాయి. మనసన్నులు మనం పరిష్కరించుకుంటే బాగుంటుందని ఉద్దేశంతో గ్రామపంచాయతీ వ్యవస్థలో సామాన్యులకు అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థల ఎలక్షన్లలో స్త్రీలకు 50!! రిజర్వేషన్ మన వ్యవస్థలో ప్రోత్సాహకారిగా ఉంటుంది, స్థానికంగా మౌలిక సౌకర్యాలు కల్పించడానికి



పంచాయతీలు ఏర్పాటు చేయబడ్డాయి. 18సంవత్సరాలకు ఓటుహక్కుకల్పించి 21 సంవత్సరాలకు గ్రామ పౌరుడిగా బాధ్యత నిర్వహించే వ్యక్తిగా రాజ్యాంగ హక్కు కల్పించింది, గ్రామసభలు:గ్రామసభలు రెండు నెలలకు ఒకసారి నిర్వహించి అభివృద్ధి నివేదికలను బహిర్గతం చేసి ప్రజల ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిర్వహించిన గ్రామపంచాయతీలు ఫలితాలను కచ్చితంగా సాధించాయి. గ్రామసభలు పారదర్శకత, జవాబు దారితనాన్ని పెంచే విధంగా ఏర్పాటు చేసి గ్రామాధికారులు అందరూ పాల్గొని ప్రజలకు స్వేచ్ఛగా భావాలు వ్యక్తపరిచే విధంగా ఉండాలి. కమిటీలు:గ్రామంలో కమిటీలు చాలా ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. ఉత్తర ప్రత్యుత్తరాల కమిటీ, మంచినీరు, పారిశుధ్యం, గ్రామ అభివృద్ధి, గ్రామ చైతన్య కమిటీలలో యువత అందరూ పాల్గొనే లాగా పంచాయతీ వ్యవస్థలోని ప్రథమ పౌరుడు కృషి చేయాలి. దాని ఫలితంగా100!! అక్షరాస్యత, సాంకేతిక పరిజ్ఞానం గలవ్యవసాయం,సంపూర్ణ టీకాలు, సంపూర్ణ పారిశుధ్యం, తాగునీరు, పేదరిక నిర్మూలన వంటివి సాధించబడతాయి, గ్రామ చైతన్య కమిటీలు:ప్రచారం లేని ఉద్యమం రెక్కలు లేని పక్షులాంటిది అనే అంబేద్కర్ అన్నారు అంటే గ్రామం అభివృద్ధి సంక్షేమ పథకాలు విద్యా వైద్యం గురించి వివిధ స్వచ్ఛంద సంస్థలు, మీడియా, చదువుకున్న యువత ద్వారా గ్రామంలోని పౌరులందరికీ చేరేలా కృషి చేయాలి. గ్రామసభ, అభివృద్ధి కమిటీలు, పారదర్శకత, జవాబుదారీతనం, ఉన్నత ఆదర్శాలు గ్రామ అభివృద్ధి తన అభివృద్ధిగా భావించే వ్యక్తిని ప్రజలు తమ నాయకుడిగా రాబోయే స్థానిక సంగ్రామంలో ఎన్నుకోవాలి వారసత్వ రాజకీయాల నుండి వాస్తవ రాజకీయాలకు దగ్గరగా ఉండే వ్యక్తిని గ్రామం ప్రథమ పౌరుడుగా ఎన్నుకోవాలి విద్యార్థి సంఘం నాయకుడు రాచకొండ రమేష్ అన్నాడు.

## లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 30** నకిరేకల్ లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో మండలంలోని గుడివాడ గ్రామంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతోస్థానికగ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం. డయాబెటిక్ శిబిరం నిర్వహించారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నవ్య క్లబ్ అధ్యక్షులు రేపల్లె సతీష్, యాన్ రమాదేవి ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు ఉప్పల సంతోష్ , గుడివాడ కేబుల్ టీవీ ఆపరేటర్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు, శిబిరంలో సూర్యాపేట కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో 90 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు,59 మందికి డయాబెటిక్ బిపి పరీక్షలు చేశారు కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి అందులో 8 మందిని ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకు సూర్యాపేట కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు.



## నూతన మండల పంచాయతీ అధికారి

**మంగపేట జూలై30, ప్రభాత వార్త.** మంగపేట మండలానికి నూతన మండల పంచాయతీ అధికారి గా పి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## పవర్ లిఫ్టర్ కు ఎరూరు ఎస్సై ఆర్థిక సహాయం

**ప్రభాత వార్త వాజేడు**

నార్త్ అమెరికాలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు వాజేడు మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మోడెం వంశీ వెళ్లడానికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దాతల నుంచి సహాయం కావాలని అభ్యర్థన మేరకు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చెరుకూరు ఫెర్టిలైజర్ షాప్ యజమాని కొత్తకోట సంతోష్ కుమార్ కూడా తనవంతుగా వంశీకి ఆర్థిక సహాయం అందజేశారు. పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటి దేశానికి మండలానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా దాతలు ఆకాంక్షించారు.



## పోలీసుల విస్తృత తనిఖీలు.



**ప్రభాత వార్త వాజేడు** ఈనెల 28 నుంచి ఆగస్టు మూడో తారీకు వరకు మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా మండల పరిధిలోని పేరూరు పోలీసులు టేకులగూడెం జాతీయ రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ నేతృత్వం లో వాహనదారుల వాహన పత్రాలను క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**భూపాలపల్లి, జూలై 30, ప్రభాతవార్త**

భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 5, 9, 10,15 వార్డులైన ఆకుదారివాడ, బాంబులగడ్డ, సీఆర్ నగర్, క్రిష్ణకాలనీ, మహబూబ్ పల్లి, కుందూరుపల్లి, పుల్లూరిరామయ్యపల్లి, కాకతీయకాలనీలకు చెందిన మొత్తం 94 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ లోకీలాల్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు మరియు కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రాన్ని గత పదేళ్ల పాలించినోళ్ల ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వ లేదన్నారు. ఈరోజుతో భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 3500 ఇళ్లకు మంజూరీ పత్రాలను ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**◗జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాదించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత భవనంలో జిల్లా స్థానిక సంస్థల, రెవెన్యూ అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.అనిల్‌కుమార్‌లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో అలసత్వం వహించకుండా సమీక్షలు నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశా నిర్ధేశంతో పనిచేయాలన్నారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారుల వివరాలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రొత్సహించి వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్ధిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలన్నారు. ప్రభుత్వ నూనత మార్గదర్శకాలను పాటిస్తూ అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు ఎంపిడిఓ, ఎంపిఓలు గ్రామ పంచాయతీ సిబ్బందితో డ్రైడే యాక్టివిటిస్ రోజువారిగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి డెంగ్యూ, మలేరియా తదితర విషజ్వరాలు ప్రబలకుండా చూడాలన్నారు. జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబందించిన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పిసిఈవో పురుషోత్తం, ఆయా మండలాల ఎంపిడివోలు, హౌసింగ్ ఏ.ఈలు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**గార్ల,జూలై30,ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులందరూ స్థానికంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్, గిరిజన వసతిగృహం, ఆశ్రమపాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరిశీలించి సౌకర్యాలను గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ఆపరేషన్ గది, మరుగుదొడ్లు, ఎమర్జెన్సీ గది, పోస్టుమార్టం గది, హాస్పిటల్ రికార్డులను పరిశీలించి వైద్యులు సూచనలు చేశారు. గిరిజన ఆశ్రమ వసతి గృహంలో మరుగుదొడ్లు, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి వార్డెన్ రాధికకు సూచనలు చేశారు. వసతిగృహంలో అమలు చేస్తున్న మెనూపై నివేదిక ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్‌కు సూచించారు. అధనపు కలెక్టర్ వెంట డిప్యూటి తహశీల్దారు సంజీవ్ ఉన్నారు.

**-హాస్పిటల్ సమస్యలపై సిపిఎం వినతిపత్రం:**

స్థానిక పిహెచ్‌సిలో తక్షణమే పోస్టుమార్టం గదిని ప్రారంభించాలని,



ఆక్సిజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, సీజనల్ వ్యాదులు ప్రారంభమైయ్యాయని, హాస్పిటల్‌లో పూర్తిస్థాయి వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతి, నాయకులు నాగరాజు జిల్లా అధనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# సీజనల్ వ్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

వర్షాకాల సీజన్‌లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లాలోని మరిపెడ మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహశీల్దారు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిభిరాలు నిర్వహిస్తూ తగినన్ని మందులు సిద్దంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రొత్సహించాలని, మాతా శిశు మరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ఇన్‌పెషంట్, ఔట్‌పెషంట్ వివరాలను మందుల స్టోర్ గదిని పరిశీలించి చికిత్స పొందుతున్న సిబ్బందికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు



విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన పరీక్షలను నిర్ణిత సమయంలో నిర్వహించి వారిలో సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. వంటశాల, స్టోర్‌గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖి చేశారు. ప్రజలకు సర్టిఫికెట్లు ఇతర సేవలకు సంబందించి సత్వరంగా వేగంగా సేవలు అందించాలని తహశీల్దారు కృష్ణవేణికి సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట అధికారులు ఉన్నారు.

## తీజ్ పండుగను ప్రభుత్వం గుర్తించాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై30,ప్రభాతవార్త:**

బంజారులు సాంప్రదాయంగా జరుపుకునే తీజ్ పండుగను ప్రభుత్వం గుర్తించాలని డాక్టర్ నెహ్రూనాయక్ కోరారు. బుధవారం సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో 16కోట్లకు పైగా జనాభా కలిగిన బంజారాలు అందరూ కూడా ఒకే భాష, సంస్కృతి, సాంప్రదాయాలు పాటిస్తున్నా రన్నారు. బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే పండుగల్లో తీజ్ పండుగ ప్రధానమైందన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి శుక్రవారం రోజున మొదలై 10వ రోజు కడావ్ జరుపుకుంటారన్నారు. ఈ పండుగను ప్రభుత్వం గుర్తించి క్యాలెండర్‌లో తేది ప్రకటించాలని పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్ననాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్‌నాయక్, డాక్టర్ వీరన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు భూక్య స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబునాయక్, మండల అధ్యక్షులు బోడ రమేష్‌నాయక్, చిన్నగూడూరు మండల అధ్యక్షులు బాదావత్ సురేష్‌నాయక్, బాబులావ్ జాదవ్, సురేష్, రాజ్‌కుమార్, స్వాతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిజెపి పార్టీలో భారీగా చేరికలు

**బయ్యారం,జూలై30,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు మహబూబాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో బుధవారం మండలంలోని సరిహద్దు ఇల్లందు-మహబూబాబాద్ జిల్లా జాతీయ ప్రధాన రహదారిపై పార్టీ శ్రేణులు జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షుని షెడ్యూల్లో భాగంగా సత్యనారాయణ పురంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా షెడ్యూల్ ఆలస్యం కావడంతో రాష్ట్ర అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లాకు తన వాహనంలో వెళ్లాల్సి వచ్చినట్లు మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటకు వస్తానని మాజీ అధ్యక్షునితో చెప్పినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలనుకున్న కొంతమందికి నిరాశ చెందారు. అనంతరం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు సమక్షంలో గంధంపల్లి మాజీ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్ నాయక్, వెంకట్రాంపురం మాజీ సర్పంచ్, పలువురు నాయకులు, ముఖ్య నేతలు బిజెపి పార్టీలో చేరగా వారికి జిల్లా మాజీ అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకే రామ్మూర్తిల ఆధ్వర్యంలో ఇర్సులాపురం నుండి రేఖ ఉప్పలయ్య, బీరోని మడవ గ్రామం నుండి లునావత్ శ్రీను, ఇతర గ్రామాల నుండి ధరావత్ వినోద్‌తో పాటు 150కుటుంబాలకు చెందిన వారు బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, రామారావు, చంద్రయ్య, కనకయ్య, జయ్‌ప్రసాద్, మంగమ్మ, నరేష్, రమేష్, రాంబాబు, రామ్మూర్తి, విజయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేసిన డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్**

**చిన్నగూడూరు,జూలై30,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గుండంరాజుపల్లి, పగిడిపల్లి గ్రామాల్లో తహశీల్దారు సంపత్‌కుమార్, ఎంపిడివో యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డితో కలసి అర్హులకు రేషన్‌కార్డు మంజూరి పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్‌కార్డుల మంజూరి పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందజేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూల మురళీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పట్ల కిరణ్, సుధాకర్, మండల యూత్ అధ్యక్షులు దాసరి రాజు, ఉపాధ్యక్షులు గంధసిరి ఉపేందర్‌గౌడ్, గ్రామ అధ్యక్షులు రంజిత్‌రెడ్డి, యాకన్న, వెంకన్న, శ్రీధర్, గంగన్న, సైదమ్మ, రాంరెడ్డి, నాగేష్, యాకన్న, మురళి, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణకు కృషి

## ❖పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు జులై 30 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని చెరువుల పునరుద్ధరణకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ ఉప్పరవాని కుంట చెరువు కు రెండు చోట్ల గండ్లు పడడంతో చెరువులో నీరు వృధాగా పోయే దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై స్థానికులు పాలకుర్తి ఎమ్మెల్యే కు గోడు వెల్లబోసుకోగా స్పందించిన శాసన సభ్యురాలు స్వంత ఖర్చుతో గ్రామ చెరువు గండ్లు పూడ్చుతానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు బుధవారం గ్రామ చెరువును సందర్శించి కొబ్బరికాయ కొట్టి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజలకు జీవనాధారమైన చెరువుల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు. చెరువులను పునరుద్ధరించి నీటి నిల్వ సామర్థం పెంచుతామన్నారు. చెరువుల్లో నీరు నిల్వ ఉంటేనే గ్రామాల్లో భూగర్భ జలాలు పైకి వస్తాయన్నారు. మత్స్య పరిశ్రమ గణనీయ వృద్ధి చెందుతుందని, జీవాలు, పాడిపశువులకు నీటి కొరత తీరిపోతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోనీటి వనరుల వృద్ధితో క్రమంగా చెరువులు పూర్వవైభవాన్ని సంతరించుకునేల కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు పక్షపాత ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు



సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు చాపల బాపురెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, ధరావత్ రాజేష్ నాయక్, జక్కుల రామ్ రెడ్డి, జాటోత్ రవి నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ధరావత్ సోమన్న, ముద్దం విక్రమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, తూనం శ్రావణ్, దొంగరి శంకర్, హేమంత్ నాయక్, పెద్ది ప్రవీణ్, వై.శ్రీనివాస్, మహేష్ యాదవ్, సాగర్, శ్రీనివాస్, వెంకన్న, గిరిధర్, పరుశురాములు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణంలో ఉపయోగించే ముడివస్తువుల ధరలను నియంత్రించాలి

## ◗మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోధ బాస్కర్

**నెల్లికుదురు, జులై 30, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉపయోగించే ముడివస్తువులు ఇసుక, కంకర, స్టీల్ వంటి పలు వస్తువుల ధరలను ప్రభుత్వం తక్షణమే నియంత్రించాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోధ బాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం మడల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదోడికి గూడు కల్పించేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు ఈ పథకం హర్షింపతగ్గదే ఐనప్పటికి, లబ్దిదారునికి ప్రభుత్వం విడుతల వారిగా అందించనున్న రూ.5లక్షలతో ఇంటి నిర్మాణం చేపట్టుకుని, నిర్మాణం పూరిచేసుకొవాలంటే తప్పనిసరిగ్గా ఇంటినిర్మాణం కోసం వాడే ఇసుక, కంకర, స్టీల్ వంటి పలు వస్తువుల ధరలను ప్రభుత్వం అదుపులో ఉంచుతామని చెప్పినప్పటికి, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించకపోవడంతో ఇదే అదునుగా చేసుకుని వ్యాపారులు లబ్దిదారులకు విపరీతమైన రేట్లకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హాయాంలో ముడివస్తువుల ధరలను అరికట్టకపసోవడంతో మంజూరైన ఇండ్ల నుకూడ నిర్మించుకొలేక వదిలేసని సంధర్భాలు



ఉన్నాయని, అపరిస్థితి ప్రజా పాలన అనిచెప్పుకునే ఈ కాంగ్రేస్ ప్రభుత్వానికి రావొద్దంటే తక్షణమే ధరలను నియంత్రించాలని. లేని యేడల ప్రజాసంఘాలతో అందోళన చేపడు తామని హెచ్చరించారు.

## టీఎంజేఏ గౌరవ సలహాదారుని గా బిక్షం

**నరసింహులపేట, జులై 30, ప్రభాత వార్త:**



తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ గౌరవ సలహాదారులుగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ గుండాల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో బిక్షం ను డివిజన్ గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నా మన్నారు. ఈ సందర్భంగా గుండాల బిక్షం మాట్లాడుతూ.. దళిత జర్న లిస్టుల హక్కుల కోసం, టీఎంజే అసోసియేషన్ బలోపేతం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్, గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి

### –జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ టౌన్, జూలై 30, ప్రభాతవార్త:**




ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజి సెంటర్(ఏటీసీ)లను సద్విని యోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత భవనంలో అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోతో కలసి సంబందిత ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ ఎన్.బాబు, శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల, జూలై 30, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం అర్హులైన వారికి రేషన్‌కార్డులు, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం వైపు దూసుకెళ్తుందని ఇందులో భాగంగానే రైతులకు, గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళకు ఉచిత బస్సుప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి చెక్కులు, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆదరించి మరింత అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం మండలంలోని ఇరువై గ్రామాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శారధ, ఎంపిడివో మంగమ్మ, ఏవో రామారావు, పిఎసిఎస్ చైర్మన్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఝాన్సీ లక్ష్మిబాయి, వెంకట్‌లాల్, మాజీ సర్పంచ్‌లు రమేష్, రుక్మిణి, బన్సిలాల్, నాయకులు వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, హతిరాం, హరికిషన్, రవి, యాకుబ్‌పాషా, రాజశేఖర్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





## రైతులకు యూరియా అందుబాటులో ఉంది

### ◆ డిఏఓ శ్రీనివాస్‌రావు◆డీలర్లు కృత్రిమ కొరత సృష్టించొద్దు

**నెల్లికుదురు, జులై 30, ప్రభాతవార్త**



జిల్లాలో రైతులకు సరిపడినంతగా యూరియా నిల్వ ఉందని, ఫర్టిలైజర్‌షాపుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించొద్దని డిఏఓ శ్రీనివాస్‌రావు డీలర్లుకు సూచించారు. బుధవారం మండలంలోని పలు పర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహిస్తూ, స్టాక్ రిజిస్టర్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....డీలర్లు తమతమ షాపుల ముందు ఫర్టిలైజర్ స్టాక్ బోర్డులను నిర్వహించాలని, ఎమ్మార్పి ధరలకే ఫర్టిలైజర్ విక్రయించాలని, లేని యెడల చట్టరీత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు అవసరం మేరకే యూరియాను వాడుకోవాలని, అధికంగా యూరియాను వాడితే భూసారం దెబ్బతిని భవిష్యత్‌లో పంట దిగుబడి తగ్గుతుందన్నారు. మండలంలోని పర్టిలైజర్, అగ్రోస్, పిఏసిఎస్ విక్రయ సెంటర్లలో రైతుల పంటలకు సరిపడినంత యూరియా మండలంలో అందుబాటులో ఉందన్నారు. భూసారం తగ్గకుండా ఉండేందుకు నానో యూరియాను రైతులు వాడితే భూసారం నష్టం కాకుండా ఉంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే ఊరుకునేది లేదు

**ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 30:**



ఎరువుల దుకాణా దారులు, డీలర్లు యూరియాను ఎటువంటి కృత్రిమ కొరత సృష్టించరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు అన్నారు మండలంలోని ఎరువుల దుకాణాలను ఏవో భూక్య మహేందర్ తో కలిసి ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసి రికార్డులను యూరియా నిలువలు ఎంత ఉన్నాయో పీఓఎస్ మిషన్ లో స్టాక్, భౌతిక స్టాక్ ఎంత ఉందో పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు సరిపడినంత యూరియా నిల్వాలు ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## స్టెనో-టైపిస్టు ఉద్యోగానికి ధరఖాస్తు ఆహ్వానం

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 30, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయసేవాధికార సంస్థలో ఖాళీగా ఉన్న స్టెనో-టైపిస్టు నియామకానికి శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ రఫీ బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ పోస్టుకు డిగ్రీ షార్ట్ హాండ్ హయ్యర్ 120పదాలు, టైప్ హయ్యర్ గ్రేడ్ అర్హతలు ఉండాలన్నారు. ఈ నెల 30నుండి ఆగస్టు 13వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ధరఖాస్తులను పోస్ట్, కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఈ-కోర్ట్స్ మహబూబాబాద్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## కాపీ రైటింగ్ నోట్‌బుక్స్ పంపిణి

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*

విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా ప్రోత్సహించే చర్యల్లో భాగంగా మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త, ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్ తన స్వంత ఖర్చుతో ఆ పాఠశాల విద్యార్థులకు కాపీ రైటింగ్ నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణి చేసారు. పిల్లల చేతి రాత నైపుణ్యాన్ని పెంచేందుకు తోడ్పడే ఈ నోట్‌బుక్స్ విద్యార్థులకు ఎంతో అవసరమని, దీనిని దృష్టిలో ఉంచుకొని వారికి తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ నోట్‌బుక్స్ బుధవారం అందజేసినట్లు గోపినాథ్ తెలిపారు.



## కాంగ్రెస్ నాయకుని మృతి తీరని లోటు

### -క్వింటాలు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

*పలిమెల, జూలై 30, ప్రభాతవార్త*



పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి రవి అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ పలిమేల మండల అధ్యక్షులు దందెర రాజేందర్ వారి కుటుంబాన్ని ఓదార్చి, అతని మృతి వల్ల కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దని, వారికి అన్ని విదాలుగా అండగా ఉంటామని అన్నారు. ఏ కష్టం వచ్చినా స్వంత వారిలా కాంగ్రేస్ పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దశదినకర్మ నిమిత్తం కొద్దీ సహాయంగా 1క్వింటాలు బియ్యం, 10లీటర్ల వంట నూనె, అలాగే కొన్ని కూరగాయలు అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు దుర్గం ఆనంద్, బౌతు రాంచందర్, బౌతు సమ్మయ్య, కుమ్మరి మల్లయ్య, సిరిశెట్టి రాజన్న, లంగారి రాజు, లంగారి ఉపేందర్, తిప్పనపెల్లి సమ్మయ్య, బోర్కరి నారాయణ, రొక్కల గణపతి, సత్యం, సురేష్, సారయ్య, జయాకర్, పలువురు గ్రామస్థులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు.

## అంతర్ రాష్ట్ర వంతెన వద్ద పోలీసుల తనిఖీలు

*కాళేశ్వరం, జూలై 30, ప్రభాతవార్త*



మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీసులు అంతర్ రాష్ట్ర వంతెన వద్ద బుధవారం వాహన తనిఖీలను చేపట్టినట్లు కాళేశ్వరం ప్రొహిబిషనరీ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి కదలికపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. గోదావరి, ప్రాణహిత, ఇంద్రావతి నది ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ చేపట్టారు. మహరాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌ల అంతర్ రాష్ట్ర వంతెన వద్ద పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను చేయడంతో పాటు అనుమానితుల వివరాలను అడిగి తెలుసొని ప్రశ్నించి వదిలేస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రత్యేక నిఘాను కొనసాగిస్తు గస్తీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌గా పంతకాని తిరుమల-సమ్మయ్య బాధ్యతల స్వీకరణ..

### -కార్యాలయంలో ప్రత్యేక పూజలు..

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌గా పంతకాని తిరుమల-సమ్మయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ చినాల బ్రహ్మయ్య, డైరెక్టర్‌లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమన్వయంతో కలిసి మార్కెట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యాక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శ్రావణ మాస ప్రత్యేక పూజలు

### -స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

### -6వ రోజున ఆలయంలో రద్దీగా భక్తులు





*కాళేశ్వరం, జూలై 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసంను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం ఆరవ రోజులో భాగంగా ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. ఆయా ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకునేందు కాళేశ్వరం చేరుకోగానే గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం ఆలయానికి చేరుకొని స్వామివారికి విశిష్ట పూజలను నిర్వహిస్తున్నారు. భక్తులు క్యూలైన్‌లో నిలుచొని స్వామి వారిని దర్శించుకున్నారు. శుభానంద దేవి ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. ఆలయంలో భక్తులు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలను అందజేస్తున్నారు.




## బెల్లం నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు

*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రకుంటతండ శివారు సురేష్‌నగర్‌తండాలో గుడుంబా తయారీ కొరకు ఉపయోగించే నల్లబెల్లాన్ని అక్రమంగా నిల్వ చేసిన సంఘటనపై గూడూరు పోలీసులు కేసు నమోదు చేసారు. మహబూబాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 28 రాత్రి దాడులు నిర్వహించి ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 12 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకొని గూడూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా దీనికి భాధ్యుడైన సురేష్‌నగర్‌తండాకు చెందిన లావుడ్యా సేవియాపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## ఎస్సీ కాలనీలో వీధి దీపాల ఏర్పాటు

### -మాజీ ఉపసర్పంచ్ నాయినికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

*కాటారం, జూలై 30, ప్రభాతవార్త*



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇటీవల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. దీంతో వెంటనే స్పందించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఎస్సీ కాలనీలో వీధి దీపాల ఏర్పాటుకు తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేపించారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న ముందుండి చేపడుతానని హామీ ఇచ్చారు. వీధి దీపాలు ఏర్పాటు చేసినందుకు గాను మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కు ఎస్సీ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీలి నాలుక వ్యాధి పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి

### .జిల్లా పశు వైద్యాధికారి మోతీలాల్

*బీబీనగర్, జూలై 30 ప్రభాతవార్త:*

రైతులు నీలి నాలుక వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి మోతీలాల్ అన్నారు. బుధవారం మండలంలోని కొండమడుగు గ్రామంలో పశుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీలి నాలుక వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయనతోపాటు మండల పశువైద్యాధికారి ఉషా, సిబ్బంది బుచ్చయ్య, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాల మీదికి తెచ్చిన ఈత సరదా

### ..ఎడమ కాల్వలో వ్యక్తి గల్లంతు

*మిర్యాలగూడ. జూలై 30 ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాల్వలో పడి మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడుకు చెందిన చౌగాని శంకర్ (38) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం...తకె ళ్లపాడు కి చెందిన శంకర్ స్నేహితులతో కలిసి జగ్గుతండ సమీపంలోని సాగర్ ఎడమకాలువ వద్దకు వెళ్లారు. శంకర్ కి ఈత రాక పోవడం తో మెట్లపై కూర్చోగా, మిగిలిన స్నేహితులు ఈత కొడుతున్నారు. ఆకస్మాత్తుగా శంకర్ మెట్లపై నుండి జారి కాలువలో పడిపోగా, గమనించిన స్నేహితుడు రాకేష్ అతనిని కాపాడే ప్రయత్నం చేయగా, శంకర్ అతన్ని గట్టిగా పట్టుకోగా ఇరువురు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. గమనించిన రైతులు రాకేష్ ను ఒడ్డుకు చేర్చగా, శంకర్ నీటి ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. మృతునికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై ఎస్సై లక్ష్మయ్య ను వివరణ కోరగా ఈ సంఘటన పై ఇప్పటివరకు ఫిర్యాదు అందలేదని. మృతుని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠినచర్యలు తప్పవు

**- కెరీర్‌పైన స్పెషల్ ఫోకస్ పెట్టాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన అధిక ధరలకు యూరియాను అమ్మినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ చిల్పూర్ మండలంలో పలుఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా చిన్నపెండ్యాలలో పలు ఫర్టిలైజర్ షాపులను సందర్శించి యూరియా స్టాక్‌ను పరిశీలించారు. రోజువారీగా స్టాకువివరాలు బోర్డుపైన ప్రదర్శించాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్‌బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత ఎవ్వరు సృష్టించకుండా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌ను కలెక్టర్ సందర్శించి మెనూ ప్రకారం వంటలు చేసారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ముందుగా మధ్యాహ్నం భోజన గురించి విద్యార్థులను అడుగుతూ మెనూ ప్రకారం పెడుతున్నారా ఏమైనా ఇబ్బంది ఉందా.. అందరూ బాగా తింటున్నారా ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి



అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరూ బాగా తినాలని బాగా చదవాలని ఏదైనా సబ్జెక్టులో ఇబ్బంది కలిగితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయ దగ్గరికి వెళ్లి మరొకసారి ఆ చాప్టర్ ని ఒకటికి రెండుసార్లు చెప్పించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతోఎప్పటికప్పుడు మాట్లాడుతూ వాళ్ల ఏ సబ్జెక్టులైతే వీక్‌గా ఉంటారో ఆ సబ్జెక్టు పైన అదనపు తరగతులను నిర్వహించాలన్నారు. పదవ తరగతి పరీక్షలో 100ఉత్తీర్ణత సాధించాలని అందుకోసం ఇప్పటి నుండే ఒక కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టుని ఒకటికి రెండుసార్లు రివిజన్ చేసుకోవాలని అలా చేసుకుంటేనే ఎలాంటి టెన్షన్ లేకుండా పరీక్షలను ప్రశాంతంగా రాసేంత మనోధర్యం కలుగుతుందన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ కోసం ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలనీ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మల్కాపూర్ పీహెచ్సిని కలెక్టర్ సందర్శించి సీజనల్ వ్యాధుల మీద తీసుకుంటున్న చర్యల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ, సిబ్బంది, అటెండెన్స్ తదితర రిజిస్టర్‌లను, మందుల నిలవలను, ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పెషేంట్‌లను పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, పరీక్షలు పెరగాలని, వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం ఉంటేనే సిబ్బందికి సెలవు మంజూరు చేయాలన్నారు. ఒకేరోజు 5గురి సిబ్బందికి సెలవులు మంజూరు చేసిన మెడికల్ ఆఫీసర్ మీద కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంశారు. వెంటనే ఆ అధికారికి మెమో ఇవ్వాలని డీఎంహెచ్ఓని ఆదేశించారు. టీబి స్క్రీనింగ్ బాగా జరుగుతుందని క్యాంపులు ఇంకా ఎక్కువ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.

ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు, ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మేస్త్రిలతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. చివరగా రాజవరంలోని ప్రైమరి పాఠశాలను, ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. అంగన్వాడిలో మీరేం నేర్చుకున్నారో చెప్పండి అని చిన్నారులను అడిగి తెలుసుకొని డ్రాయింగ్ వేస్తున్న పిల్లలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, విద్య, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గుప్తనిధుల తవ్వకాల కలకలం

*బయ్యారం,జూలై30,ప్రభాతవార్త:*

బయ్యారం మండల పరిధిలో మహాదేవుని పురాతన ఆలయాలు రెండు ఉండగా ఒక ఆలయం వెనుక ప్రాంగాణంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు జరిపిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశానవాటిక ఉన్న ప్రదేశం వద్ద రాత్రిసమయంలో అటువైపు ఎవరు కూడా రారని గమనించిన కొంతమంది గుప్తనిధుల వేటగాళ్లు మొక్కజోన్న చేనులోంచి రోడ్డు ప్రక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్త నిధుల



కోసం గత మూడు రోజుల క్రితం తవ్వకాలు జరిపినట్లు తెలిపారు. ఆలయ వెనుక భాగంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు గుర్తించారు. దుండగులు వెంట తెచ్చిన జెసిబి ఆలయం వెనుకభాగంలో త్రవ్వకాలు చేసి పెద్ద బండరాళ్లు తీయడం సాద్యం కాక మద్యలోనే త్రవ్వకాలు వదిలివేసి వెళ్లినట్లు రైతులు, గ్రామస్థుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెళ్తున్న క్రమంలో స్మశానవాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్‌వెల్‌ను జెసిబి ద్వంసం చేసినట్లు స్థానికుల ద్వారా తెలుస్తుంది. ఇల్లందు-మహబూబాబాద్ రహదారిపై ఉన్న సీసీ పుటేజిని పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జెసిబి వాహనం ఎక్కడిదని తెలుస్తుందని గుప్త నిధుల త్రవ్వకాలు జరిపిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కొనసాగుతున్న ద్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవం

*నెల్లికుదురు,జులై 30, ప్రభాతవార్త*

మండల కేంద్రం నెల్లికుదురులోని శ్రీరామలింగేశ్వస్వామి వారి ఆలయంలో ఈ నెల 28నుండి ప్రారంభమైన ద్వజస్తంభం యంత్రప్రతిష్ట, నవగ్రహా, సుబ్రమాన్యస్వామి, వాస విమాత ప్రతిష్ట, దేవాలయ సంప్రోక్షణ కార్యక్ర మాలు ఈ నెల 31వరకు వేద పండితులచే నిర్వహిస్తున్న కార్యక్రమంతో గ్రామంలో శివనామ స్మరణతో మారుమోగుతుండగా, బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ద్వజస్తంభానికి గ్రామానికి చెందిన ఆడబిడ్డలు వారివారి పుట్టిన ఇండ్లనుండి పూలతో ఆలంకరించిన రాగిబిం దేలతో నీరు తెచ్చి వేదమంత్రోచ్చాయల మద్య ద్వజస్తంబానికి నీరు పోస్తుండంతో ఓం.. నమోశ్శివాయా....హరహార శంభోశంకర శివనామస్మరణంతో గ్రామంలో ఆద్యాత్మిక



వాతావ రణం నెలకొంది.ఁ అన్నదాన కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్ర సాదాన్ని ఆరగించారు. కాగ ద్వజస్తంభం ప్రతిష్ట గురువారం వేకువఝూమున 4గంటల నుండి ప్రారంభమయ్యేగరుడస్తంభ ప్రతిష్టను పురష్కరించుకుని గ్రామానికి విచ్చేస్తున్న ఆడబిడ్డలు, బందువులు ద్వజస్తంభ ప్రతిష్టను వీక్షించడానికి వస్తున్న భక్తుల తాకిడితో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం కిటకిటలాడుతుంది.

## పొగాకు ఉత్పత్తులను నిషేదించాలి



*దుగ్గొండి, జులై 30, ప్రభాతవార్త*

పొగాకు ఉత్పత్తులను నిషేదించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బుదవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొగాకు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ మానవ హారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు లేనటువంటి సమాజాన్ని నిర్మించడం వల్ల కలిగే లాబాలను వివరించారు. పొగుకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య కారణాలను తెలియజేయడం జరిగిందన్నారు. పొగాకు లేనటువంటి సమాజాన్ని ఏర్పాటు చేసుకున్నట్లయితే కలిగే అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె. అహ్మద్, రజిని, కరుణ, కిరణ్‌కుమార్, సంధ్యారాణి, లీలావతి, ఐలయ్య, జుమ్మిలాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని మల్లంపల్లి హైస్కూల్ ఆధ్వర్యంలో పొగాకు నిషేదంపై విద్యార్థులు ప్రధాన రహదారుల గుండా ర్యాలీ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రమ్మ మాట్లాడుతూ పోస్టర్ మేకింగ్ ర్యాలీ స్లోగన్, రైడింగ్ చేయడం జరిగిందన్నారు. పొగాకుతో క్యాన్సర్ వస్తుందన్నారు. పొగాకు రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, సుధాకర్, కిషన్, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో కోర్టు ఏర్పాటుకు వినతి



*గూడూరు, జూలై 30, ప్రభాతవార్త*

పాత తాలూకా కేంద్రమైన గూడూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసి కొడిదెల సంజయ్‌కుమార్, సీనియర్ అడ్వకేట్ అంబటి శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని వారు కలిసి కోర్టు ఏర్పాటు ఆవశ్యకత గురించి ఆయనకు వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు కేంద్రంగా అదే ఏజెన్సీలోని కొత్తగూడ, గంగారం మండలాల పరిధితో ఈ కోర్టును ఏర్పాటు చేయగలిగితే ఈ రెండు మండలాలకు దూర ప్రాంతంగా ఉన్న మహబూబాబాద్ కోర్టుకు వ్యవప్రయాసలకోర్చి వెళ్లే పరిస్థితి తప్పుతుందని వేం ధృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఒకోసారి సకాలంలో బస్సు సౌకర్యం కూడా లేక కోర్టు పనులకు వెళ్లే వారు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని వివరించగా కోర్టు ఏర్పాటు విశయంలో ప్రయత్నాలు చేపట్టేందుకు వేం సానుకూలంగా స్పందించినట్లు సంజయ్‌కుమార్ తెలిపారు. గూడూరులో కోర్టు ఏర్పాటు విషయంలో ఇటీవల జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్ ధృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు.

